



## వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ అప్రమత్తంగా ఉండాలి

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో భద్రత ఏర్పాట్లపై సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 9, మే 2025 16 పేజీలు


# తెరవెనుక



# ఏం జరుగుతుంది?

**యూనివర్సిటీలో అంతర్గత రాజకీయాలకు తెరలేపారా ...?**

**ప్రొఫెసర్ బహిరంగ క్షమాపణ**

తెరవెనుక సూత్ర దారులేవరు..పాత్ర దారులేవరు...రాజకీయాలు విద్య వ్యవస్థలోకి చొరబడి చిన్నాభిన్నం చేస్తున్న సంఘటన కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో చోటు చేసుకొంది...నోరుండి మాట్లాడలేని .....కన్నులు ఉండి చూడలేని....చెవులుండి వినలేని సమాజంలో ఉన్నట్లు ఇలాంటి సంఘటనలు చూస్తే అర్థం చేసుకోవచ్చు... యూనివర్సిటీలో జరుగుతున్న అంతర్గత రాజకీయాలపై వివరణాత్మక కథనం...

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:

**యూనివర్సిటీ ప్రతిష్ఠకు భంగం:**

కొందరు మాత్రమే సమాజంలో బతకాలి...వాళ్ళు చెప్పేదే శాసనం..వాళ్ళు జారీచేసిందే హుకుం...అటువంటి సంఘటనలు శాతవాహన యూనివర్సిటీలో కోకొల్లలు..వాళ్ళు చేస్తే విషయాలు బయటికి రావు..కానీ కొంతమంది చేస్తే పనిగట్టుకొని వెతికి మరి ప్రచారం చేసి బజారుకీడ్చడంలో వారికే వారే సాటి..యూనివర్సిటీకి చెందిన ఓ ప్రొఫెసర్ తన భావ జలాన్ని సామాజిక మాధ్యమాల్లో ప్రకటించారు.అంతే....అర్బన్ నక్సల్స్ అని ముద్రవేసి ప్రచారం మొదలు పెట్టారు. 2వ పేజీలో...



## కరిగుట్టలలో మరో ఎన్ కౌంటర్

**ఎనిమిది మావోయిస్టుల మృతి**

**మృతుల్లో కేంద్ర కమిటి సభ్యుడు చంద్రన్న**

**స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు బండి ప్రకాష్ ...?**

**ధృవీకరించని పోలీసులు**

**ఐఈడి పేలి ముగ్గురు గ్రేహౌండ్స్ పోలీసులు మృతి**

**ఉద్రిత్తంగా మారిన కరిగుట్టలు ప్రాంతం..**

జమ్మికుంట/,హుజురాబాద్ మే 8 ( ప్రభాతవార్త)

తెలంగాణ ఛత్తీస్ఘడ్ సరిహద్దు లోని కర్రెగుట్టలపై ఏం జరుగుతుంది అన్న ఆందోళన సర్వత్రా నెలకొంది. బుధవారం కరిగుట్టల్లో భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో 19 మావోయిస్టులు మృతిచెందిన




## తెరవెనుక ఏం జరుగుతుంది..

(మొదటి పేజీ తరువాయి..)

కమ్యూనిస్టు భావజాలంతో విద్యార్థులను రెచ్చగొడుతు...యూనివర్సిటీలో రాజకీయాలు చేస్తున్నట్టు దుష్ప్రచారం ప్రారంభించారు. గతంలోనూ ఈ తరహా ప్రచారాలకు తెరలేపి,పట్టుబట్టి మరి కేసులు పెట్టి,పోలీసుల ద్వారా ఇబ్బందులకు గురిచేసినట్లు తెలుస్తోంది..

**అసలేం జరుగుతుంది:..?**

భూమి,భుక్తి,విముక్తి కోసం పుట్టిన నక్సలిజాన్ని సిద్ధాంతిక విభేదాలతో వున్న అధికార పార్టీ తమకు అనుకూలంగా లేనివారిని ఏరిపరేసేందుకు మాత్రమే పెట్టిన పేరు అర్బన్ నక్సలిజం.విద్యావంతులుగా బయటకు వెళ్లిన వారిని తమ చెప్పుచేతల్లో ఉంచుకునేందుకు అర్బన్ నక్సలిజం పేరిట కొత్త తరహా అణిచివేతకు శ్రీకారం చుట్టారు.అయితే వాటిని విద్యాకేంద్రలుగా వెలుగొందుతున్న యూనివర్సిటీల్లో మొదలుపెట్టడం భవిష్యత్ తరాలకు విద్యా వ్యవస్థ ద్వారా విప్లవం వస్తుందని చెప్పే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. ఎన్నో ఏళ్ల కల తర్వాత కరీంనగర్ జిల్లా కేంద్రానికి వచ్చిన యూనివర్సిటీలో ఎందుకు అంతర్గత రాజకీయాలు చోటుచేసుకున్నాయని ఆరా తీస్తే అనేక విషయాలు వెలుగు చూశాయి.యూనివర్సిటీ ఏర్పడ్డపుడు తగిన సిబ్బంది ఉండాలనే ఉద్దేశ్యంతో కొత్తగా సిబ్బందిని చేర్చుకున్నారు.కనీస పరిజ్ఞానం లేని కొంతమంది వ్యక్తులు తప్పుడు సర్టిఫికెట్లతో ఉద్యోగులుగా చేరి ఈ రాజకీయాలకు పురుడు పోశారు.తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఇతర సిబ్బందిపై ఆరోపణలు చేస్తూ పెత్తనం చెలాయిస్తున్నారు.అయితే అప్పుడు ఉన్న వైస్ ఛాన్సలర్ నిజానిజాలు రాబట్టడంతో వారి పాచికలు పెద్దగా పారలేదు.

**గతం పునరావృతం అయ్యేనా....?**

అడ్డదారిలో మళ్ళీ కొలువులో చేరేందుకు ప్రయత్నిస్తున్న కొన్ని శక్తులు ఇప్పుడున్న సీనియర్లను తమ వైపుకు తిప్పుకోవాలని కుట్రకు తెరలేపినట్లు తెలుస్తుంది.తమవైపు రాకుంటే ఇక్కడినుంచి తప్పించి తిరిగి పట్టు సాధించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.అదే నిజమైతే యూనివర్సిటీలో గతం పునరావృతమయినట్టేనని అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థులు ముక్తకంఠంతో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఏదేమైనా యూనివర్సిటీలో రాజకీయాలు విద్యార్థుల భవితవ్యంపై తీవ్ర ప్రభావం చూపేఅవకాశం ఉంటుందన్న విషయం గుర్తించి ప్రక్షాళన దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది....

## నత్త నడకన ధాన్యం కొనుగోళ్లు

**కొనుగోలు కేంద్రాల్లో రాశులుగా దర్శనం ఇస్తున్న ధాన్యం**

**గన్ని సంచులు,హమాలీల కొరత తో ఇబ్బందులు**

**వాతావరణ మార్పులతో ఆందోళనలో రైతులు**



**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం విక్రయిం చేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగా రైతన్నకు ప్రతీయేడు తిప్పలు తప్పడం లేదు.ప్రభుత్వం రైతుల కోసం ముందస్తుగా ఎన్నో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నప్పటికీ క్షేత్ర స్థాయికి వచ్చే సరికి వాటిని అమలు చేయడంలో విఫలమవుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు . అధికారుల అంచనాల ప్రకారం మండల వ్యాప్తంగా 20 వేల ఎకరాలలో వరి సాగు చేశారు మండలంలో గొల్లపల్లి, చందోలి ఫ్యాక్స్, ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 20 రోజులు అవుతుండగా హమాలీలు ఆశించిన మేర రాకవడంతో కొనుగోలు నత్త నడకన సాగుతున్నాయి దానికి తోడు గన్ని సంచుల కొరత కారణంగా కొనుగోలు వేగవంతంగా సాగడం లేదు. ఒకవైపు వాతావరణం లో మార్పులతో ఎప్పుడు వర్షాలు పడతతాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. రెండు రోజుల క్రితం ఈదురుగాలులతో కూడిన చిన్నపాటి వర్షం పడగా మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ తో పాటు గుంజపడుగు కొనుగోలు కేంద్రంలో ధాన్యం బస్తాలు కొంతమేర తడి సాయి.మార్కెట్ యార్డులో హమాలీ చార్జీలతోపాటు అదనంగా డబ్బులు ఇస్తేనే తూకం వేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హమాలీలు అవసరం మేర లేకపోవడం హమాలీల కొరత కారణంగా ఒకవైపు వాతావరణం లో మబ్బులు రావడం ఏ సమయంలో వర్షం పడుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. గొల్లపల్లి మార్కెట్ యార్డులో సీరియల్ ప్రకారం లేకుండా హమాలీలు ఇష్టారీతిన తూకం వేస్తున్నారని దానివల్ల రైతులకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తుందని అంటున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రారంభం లో రైతులకు త్రాగు నీరు సౌకర్యం ఏర్పాటు చేశారని ప్రస్తుతం త్రాగు నీరు అందుబాటులో ఉండటం లేదని వేసవి కాలం కావడంతో ఇబ్బందులు పడుతున్నామని త్రాగునీరు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అధికారులు పర్యవేక్షి ంచి హమాలీలు,గన్ని సంచుల కోరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.



**బొడ్డు సత్యం రావు, రైతు వెనుగుమట్ల**

నాకు 800 గన్ని సంచులు అవసరం ఉండగా 300 గన్ని సంచులు మాత్రమే అందుబాటులో ఉండటం ఒకవైపు మబ్బులు రావడంతో తొందరగా తూకం వేయించాలని మిగతా గన్ని సంచులు ఇతర చోటు నుండి తీసుకువచ్చి తూకం వేయించాను.

## వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ అప్రమత్తంగా ఉండాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త**




రామగుండం కమీషనరేట్ ప్రాంతంలో రక్షణ పరంగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ అన్ని శాఖల యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సిపి అంబర్ కిషోర్ ఝా అధ్యక్షతన కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్, ప్రధానమైన ఇండస్ట్రియల్ సంస్థల అధికారులు, భద్రతాధికారులు, కమిషనరేట్ పరిధిలోని డిసిపిలు, ఎసిపిలతో భద్రతా పరిస్థితులపై గురువారం సమీక్షించారు. ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించడంతోపాటు ప్రధానమైన సంస్థల ప్రాంతాల్లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ రక్షణ వ్యవస్థ, భద్రతా వ్యవస్థను కట్టదిట్టం చేయాలని అధికారులను సిపి ఆదేశించారు. ఇండస్ట్రియల్ సంస్థల వద్ద మరింత భద్రతను పెంచాలని, అత్యవసర సర్వీసులు అందించే విభాగాల ఉద్యోగులు, అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసి, నిరంతర నిఘా, పర్యవేక్షణ చేపట్టాలని, సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెంటనే అమలు చేయడానికి చర్యలు, అన్ని భద్రత విభాగాలు సమన్వయంతో పని చేయాలని, కమీషనరేట్ పరిధిలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిపిలు భాస్కర్, కర్ణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, సిఐఎస్ఎఫ్ కమాండెంట్ సుధేష్ జంకర్, డిప్యూటీ కమాండెంట్ ఎస్ఎ.రాజు, ఎన్టీపీసీ ఇడి చందన్ కుమార్ సమంత, సింగరేణి జిఎంలు డి.లలిత్ కుమార్, రాములు, ఎం.సుదర్శన్, ఎం.శ్రీనివాస్, ఆర్ఎఫ్‌సిఎల్‌సిజిఎం ఉదయ్ రాజహంస, ఎన్టీపీసీ హెచ్ఆర్ డిజిఎం సోమనాథ్, జిల్లా ఫైర్ ఆఫీసర్స్ భగవాన్ రెడ్డి, అనిల్ కుమార్, పార్వతి పంప్ హౌస్ ఏఈఈ బి.రాంబాబు, హెచ్‌పిసిఎల్, ఐఒసిఎల్ అధికారులు రాకేష్ రెడ్డి, రవి రాజ్, ఎసిపిలు రాఘవేంద్ర రావు, మడత రమేష్, ఆర్.వెంకటేశ్వర్లు, రవికుమార్ తదితరులున్నారు.

## విద్యార్థుల నైపుణ్యం పెంపొందించేందుకే శిక్షణ తరగతులు

*లింగాలఘణపురం, మే 8 ప్రభాతవార్త :*



లింగాలఘణపురం మండలం నవాబుపేట ప్రభుత్వ హైస్కూల్‌లో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్‌లో భాగంగా విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ ఇతర కల్చరల్(డాన్స్) తరగతులను గురువారం ప్రారంభించినట్లు తాజామాజీ ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్, పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం ఈ వేసవి కాలంలో విద్యార్థుల సమయాన్ని వృధా చేయకుండా స్పోకెన్ ఇంగ్లీష్ ఇతర కల్చర్(డాన్స్) కార్యక్రమాల్లో విద్యార్థులకు అందించాలని ఉద్దేశంతో ఈ తరగతులను నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు నోటు పుస్తకాలు స్నాక్స్ అందిస్తూ విద్యార్థుల యొక్క నైపుణ్యాన్ని పెంపొందించాలని ఉద్దేశంతో ఈ తరగతిలో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. సిద్దిలక్ష్మీ, రావుల సదానందం, రంపే ఉపేందర్, టీచర్లు శ్రావణి, రాకేష్ పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

*రఘునాథపల్లి, మే 8 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలకేంద్రంలో దుర్గామాత ఉత్సవాల సందర్భంగా గురువారం స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు వై.కుమార్ గౌడ్, మండల కొ ఆర్డినేటర్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, మార్కెట్ మాజీ డైరెక్టర్ నూనేముంతల యాకస్వామి గౌడ్, యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, జిల్లా యువజన నాయకులు లోక్కుంట్ల సృజన్ కుమార్, మర్కాల మహేందర్, ఏడ్ల బాలరాజు, బాల్నే పరశురాములు, ముప్పిడిసాంబ తదితరులు పాల్గొన్నారు.

## కరిగుట్టలలో మరో ఎన్ కౌంటర్

(మొదటి పేజీ తరువాయి..)

సంఘటన మరువక ముందే తాజాగా గురువారం మరో ఎన్ కౌంటర్ జరిగిందని ఈ ఎన్ కౌంటర్ మావోయిస్టు అగ్రనేతలు కేంద్రకమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్ ఆలియాస్ చంద్రన్న స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు బండి ప్రకాష్ మృతిచెందినట్లు తెలిసింది.వీరితోపాటు మరో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారని ప్రచారం జరిగింది.ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం ఊసూరు బ్లాక్ లంకపల్లి కొండలపై తెలంగాణ గ్రేహౌండ్స్ బలగాలు మావోయిస్టుల మధ్య హోరాహోరీగా ఎదురుకాల్పులు జరిగాయి.ఈ కాల్పుల్లో మావోయిస్టు అగ్రనేతలు మృతిచెందినట్లు తెలిసింది.ఇరువురి జరిజన కాల్పులు అనంతరం గ్రేహండ్స్ బలగాలు వెనుదిరుతున్న క్రమంలో మావోలు అమర్చిన ఐఈడి పేలి ముగ్గురు జవాన్లు మృతిచెందారు.మరో ఆరుగురికి గాయలైయ్యాయి.మృతిచెందిన గ్రేహండ్స్ బలగాలను హుటాహుటిన వరంగల్ ఎంజిఎం హస్పటల్ కి తరలించారు. మృతిచెందిన వారిలో కానిస్టేబుల్స్ సందీప్, పవన్ కళ్యాణ్, శ్రీదర్ లుగా తెలిసింది. వరంగల్ జిల్లా పైడిపల్లి గ్రామానికి చెందిన ఆర్ ఎస్ ఐ రన్ దీర్ తీవ్రంగా గాయపడ్డాడు.అతన్ను హెలికాప్టర్ ద్వారా వరంగల్ ఎం జి ఎం వైద్యశాలకు తరలించారు. రన్ దీర్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ ఏఐజి వైద్యశాలకు తరలించారు. వరంగల్ ఎంజిఎం లో భద్రపరిచిన గ్రేహౌండ్స్ మృతదేహాలను డిజిపి జితేంద్ర, గ్రేహౌండ్స్ డిజి స్టీఫెన్ రవీంద్ర లు సందర్శించి నివాళి అర్పించారు.కాగా మావోయిస్టు అగ్రనేతలు చంద్రన్న బండి ప్రకాష్ ల మృతిపై పోలీసు అధికారులు అధికారికంగా దృవీకరించలేదు..

# సైలెన్సర్లు మార్పిడి చేస్తే చట్టపరమైన చర్యలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



శబ్ద కాలుష్యాన్ని నిరోధించేందుకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా, అధిక శబ్దం కలిగించే మాడిఫైడ్ సైలెన్సర్లను వినియోగిస్తున్న ద్విచక్ర వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అశోక్ కుమార్ పేర్కొన్నారు..గత కొన్ని రోజులుగా స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ ద్విచక వాహనదారులు అధిక శబ్దం కలిగించే సైలెన్సర్ మాడిఫై చేసి అధిక శబ్దాలతో సౌండ్‌పొల్యూషన్ చేస్తూ, సామాన్య ప్రజానికానికి ఇబ్బందులకు గురి చేస్తున్న 130 వాహనాల సైలెన్సెర్స్ లను జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ ఆధ్వర్యంలో రోడ్డు రోలర్ తో ధ్వంసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరీత్యా నేరమని,శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకొని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. మాడిఫైడ్ సైలెన్సర్లను వాడితే ఆ వాహనాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వాహనాన్ని సీజ్ చేస్తాం. డ్రైవింగ్ లైసెన్సు ను కూడా రద్దు చేయొచ్చు. ప్రజల ఆరోగ్యం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం జిల్లా పోలీస్ శాఖ స్పెషల్ డ్రైవ్‌ను కొనసాగిస్తూనే ఉంటుంది. ఇలాంటి చర్యలు వలన శబ్ద

**-అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు**
**-జిల్లా ఎస్పి అశోక్ కుమార్**
**-అధిక శబ్దం కలిగించే 130 ద్విచక్ర వాహనాల మాడిఫైడ్ సైలెన్సర్స్ ధ్వంసం**

కాలుష్యంతో పాటు రోడ్డు ప్రమాదాల ప్రమాదం కూడా తగ్గుతుందని ఎస్పి తెలిపారు. జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని కోరారు. ఎవరైనా మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగిస్తున్న వాహనాలను గమనిస్తే సమీప పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్ ,టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ ,ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే భవిష్యత్ బంగారుమయం

**- ట్రినిటి ఎడ్యుకేషన్స్ ఇన్‌స్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి**
**- ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాల బిటెక్ విద్యార్థుల ఫేర్వెల్ డే, కళాశాల వార్షికోత్సవం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:





విద్యార్థులు లక్ష్యం ఏర్పరుచుకొని, ఆ దిశగా కష్టపడి ముందుకు సాగినప్పుడే భవిష్యత్ బంగారుమయంగా మారుతుందని ట్రినిటి ఎడ్యూకేషన్స్ ఇన్స్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ విద్యార్థులకు ఫేర్వెల్ డే వేలోరా 2K25 (వింగ్స్ సార్ రెడీ టూ ఫ్లై), కళాశాల వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవస్థాపకులు, చైర్మెన్ దాసరి మనోహర్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణిగణేష్, విభాగాధిపతులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలను 2008లో స్థాపించిన నాటి నుండి ఎన్నో విజయాలు సాధిస్తూ తమ యొక్క కళాశాల అక్రిడేషన్ పొందడం జరిగిందని, అంతేకాకుండా యూజీసీ, జెఎన్‌టియుచే అటానమస్ హోదా పొందడం జరిగిందని, తద్వారా మారుమూల ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులందరికీ విలువలతో కూడిన విద్యను అందించడానికి ఇది దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, లక్ష్యంతో పయనిస్తే లక్ష్య సాధన మీతోటే ఉంటుందని అన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఎఓ సురేష్, రాజిరెడ్డి, చొప్పరి వంశీ, ఇఇఇ హెచ్ఓడి డాక్టర్ నటరాజ్, ఇసిఇ హెచ్ఓడి ప్రభాకర్, సిఎస్ఇ హెచ్ఓడి స్వాతి, హెచ్అండ్ఎస్ హెచ్ఓడి పద్మిని, ఎంబిఎ హెచ్ఓడి డాక్టర్ ఆరిఫ్ తదితరులున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామస్తులైన అనవేని సంతోష్ పద్మ కుమార్తె అక్షయ వివాహ శుభకార్యానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు అదేవిధంగా సంతోష్ పద్మ గార్ల కుమార్తె అక్షయ వివాహానికి కరీంనగర్ పాల ఉత్పత్తి దారుల సంఘం తరపున పుస్తె మట్టలు అందజేసిన కరీంనగర్ పాల ఉత్పత్తిదారుల డైరెక్టర్ మినపల సుధాకర్ రావు మేనేజర్ సుధాకర్ సూపర్వైజర్ దుర్గాప్రసాద్ విలేజ్ పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు యాదగిరి స్వామి ఇంచార్జ్ అనవే నీ లత మోహన్ గ్రామ మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ బండి శ్రీధర్ పిట్టల సాగర్ తదితరులు పాల్గొన్నారు

## త్రాగునీటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు పాటించాలి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని ఆయా గ్రామాలలో వేసవికాలంలో మంచినీటి సమస్య రాకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య అన్నారు గురువారం ఆయన మండల కేంద్రాన్ని సందర్శించిన అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించి కార్యదర్శులకు సూచనలు ఇచ్చారు మండలంలోని ఆయా గ్రామాలలో శానిటేషన్ క్రమం తప్పకుండా నిర్వహించాలని,ట్రేడ్ లైసెన్ క్రమం తప్పకుండా రెన్యువల్ చేయించాలని కొత్త లైసెన్స్ మే31లోపల పూర్తి చేయాలని,గ్రామంలో శానిటేషన్ ప్లాన్ రూపొందించడానికి అనుగుణంగా పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపి ఓ ఆరిఫ్ పంచాయతీ కార్యదర్శులు మరియు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

# కాల్వర్టను ఢీకొన్న కారు

**విశ్రాంతి సింగరేణి ఉద్యోగి మృతి**

మానకొండూర్, ప్రభాతవార్త :



తన బంధువుల పెళ్లికి వెళ్లి తిరిగి ఇంటికి స్నేహితుడి కారులో వెళుతుండగా ప్రమాదవశాత్తు కారు అదుపుతప్పి కల్వ ర్టను ఢీకొన్న సంఘటనలో విశ్రాంతి సింగరేణి ఉద్యోగి దాసారం నరసయ్య (68) మృతి చెందగా, డ్రైవర్ సంజీవ్ కు గాయాలైన ఘటన మానకొండూరు మండలం అన్నారం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. మానకొండూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వచ్చునూర్ గ్రామానికి చెందిన దాసారం నరసయ్య బెల్లంపల్లి లోని సింగరేణి ఉద్యోగ విధులు నిర్వహిస్తూ ఇటీవలనే రిటైర్మెంట్ అయ్యారు. కుటుంబ సభ్యులతో కలిసి అక్కడనే ఉంటున్నాడు. వచ్చునూర్ గ్రామంలో తన బంధువుల పెళ్లి కి బెల్లంపల్లి నుండి వచ్చి నూరుకు వెళ్తుండగా మానకొండూరు గ్రామానికి చెందిన తన స్నేహితుడైన సంజీవ్ కారులో వెళ్లి వివాహ వేడుకల్లో పాల్గొని, తిరిగి ఇంటికి కారులో వెళ్ళుతుండగా అన్నారం రాఘవపూర్ గ్రామాల సరిహద్దులో గల మానకొండూర్ జమ్మికుంట ప్రధాన రహదారిపై కారు ప్రమాదవశాత్తు అదుపుతప్పి కల్వర్టు ను ఢీకొనడంతో విశ్రాంతి ఉద్యోగి నరసయ్య కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. తన స్నేహితుడైన సంజీవ కు గాయాలు కాగా 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. నరసయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు రోధనలు పలువురిని కంటతడి పెట్టించాయి. మృతుడు నరసయ్యకు భార్య సుగుణమ్మ, కూతురు కుమారుడు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు మానకొండూరు ఏఎస్ఐ జమాలుద్దీన్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## పిడుగు పాటుకు పాడి గేదె మృతి

చిగురుమామిడి, ప్రభాత వార్త:

బుధవారం రోజున కురిసిన భారీ వర్షానికి తెల్లవారుజాము సమయం లో పడిన పిడుగుపాటుకు గేదె మృతి చెందిన ఘటనచిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరు గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన పైడిపెల్లి లక్ష్మి అను మహిళా వ్యవసాయ రైతు తన పెంపక పాడి గేదె పిడుగు పాటుతో మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన గేదె విలువ దాదాపు 80 వేల రూపాయలు వరకు ఉంటుందని మహిళా రైతు ఆవేదన చెందుతున్నారు. ఇట్టి ఘటన పై అధికారులు పూర్తి విచారణ జరిపి ప్రభుత్వం నుండి బాధిత రైతుకు ఆర్థిక సాయం అందించాలని ముల్కనూర్ గ్రామ రైతులు కోరుతున్నారు.

## అవగాహన సదస్సులకు సర్వేయర్ల నుండి దరఖాస్తుల ఆహ్వానం

చెన్నారావుపేట, మే 8, ప్రభాతవార్త

భూభారతి చట్టంపై అవగాహన సదస్సులకు అర్హులైన సర్వేయర్ల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తహసీల్దార్ ఫణికుమార్ తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. దీనిపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించుటకు సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 26 నుండి జులై 26 వరకు 50 రోజులు సదస్సులు ఉంటాయన్నారు. ఇందుకోసం ఆసక్తి కలిగిన అర్హులైన సర్వేయర్లు ఈ నెల 17 వరకు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తహసీల్దార్ పేర్కొన్నారు.

## పాస్ పోర్ట్ పోయినది

తాళ్ల ఆంజనేయులు S/o రాములు గ్రా,,మ,,మల్యాల జిల్లా,, జగిత్యాల అను నేను నా యొక్క పాస్ పోర్ట్ (R 6898465) గల దానిని 3001 2025 రోజుమల్యాల లోని మీసేవ జిరాక్స్ సెంటర్ కు వెళ్లి జిరాక్స్ తీసుకొని తిరిగి ఇంటికి వెళ్లే దారిలో నా యొక్క పాస్ పోర్ట్ ఎక్కడో పడిపోయినది, ఎంత వెతికిన దొరకలేదు, ఇట్టి పాస్ పోర్ట్ దొరికిన వారు 7287850968 సెల్ నెంబర్ కి తెలుపగలరని మనవి.

# భారత సైనికులు చేసిన ఆపరేషన్ సిందూర్ సక్సెస్ పై న్యాయవాదుల భారీ ర్యాలీ

కోరుట్ల, ప్రభాతవార్త :




కాశ్మీర్‌లోని పహాల్గాంలో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో పాటు పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ సైనికులు ఆపరేషన్ సిందూర్ నిర్వహించి ఉగ్రవాద శిబిరాలను సర్వనాశనం చేసిందని, ఈ సక్సెస్ భారత్ సైనికులకు అంకితమని కోరుట్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరి విజయ్ కుమార్ అన్నారు. భారత సైనికులు చేసిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతు గా గురువారం కోరుట్ల లోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించారు. భారత్‌పాక్ మధ్య జరుగుతున్న ఆపరేషన్ సిందూర్ లో భారతసైన్యం చూపిస్తున్న శౌర్యానికి సంఘీ భావం తెలుపుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. కోర్టు నుంచి జాతీయ రహదారి వెంబడి బైకులపై న్యాయవాదులు జాతీయ జెండాలు పట్టుకొని దేశభక్తి నినాదాలు చేస్తూ ప్రధాన కూడళ్ల వద్ద బాణా సంచా కాల్చారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ పాకిస్థాన్ లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని తీవ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించే క్రమంలో దేశ రక్షణకు ఇది కీలకమైన అడుగని పేర్కొన్నారు. ఆర్మీ వీరులు ధైర్య సాహసాలకు ప్రత్యేకంగా ఆపరేషన్ సింధూర్ నిలుస్తుందని, మునుముందు భారత సైన్యం తీసుకునే చర్యలు ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లను పరిగెత్తిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కస్తూరి రమేష్, జనరల్ సెక్రటరీ కొంపల్లి సురేష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ సుతారి నవీన్ కుమార్, ఫసియోద్దీన్, లైబ్రరీ సెక్రెటరీ మర్రిపల్లి గంగాధర్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ రాసభక్తుల రాజశేఖర్, సీనియర్ న్యాయవాదులు గంగ్ర ప్రవీణ్ కుమార్, తోకల రమేష్, ఆడెపు వినోద్, గాంధారి శ్రీనివాస్, జూనియర్ నాయవాదులు అల్లె రాము, బద్రి సృజన్, లావుద్యా రాకేష్, గణేష్, వివేక్, శ్రీనివాస్, అనిల్, రాజు, రాజేందర్, రమేష్, శివకుమార్ పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



## ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



బీసీ సంక్షేమ ,రవాణా శాఖ ల మంత్రి పొన్నం ప్రభాకర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ జన్మదిన వేడుకలను స్థానిక జువాడి భవన్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, మ్యాకల నర్సయ్య, చిటిమెల్లి రంజిత్ గుప్తా, ఏంబేరి సత్యనారాయణ, మ్యాదరి లక్ష్మణ్, తునికి సాయి, చిట్యాల లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో చేరికపై అవగాహన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో చేరాలని కోరుతూ పట్టణంలోని పలు ప్రాంతాల్లో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు అన్ని రకాల వసతులు నాణ్యమైన విద్య అందుతుందని కళాశాలలో చేరాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గౌస్ రెహమాన్ ఎన్ఎస్ఎస్ పిఓ గంగా ప్రసాద్, అధ్యాపకులు ఇమ్రాన్ ఖాన్ నటరాజన్, హబీబ్, శ్రీనివాస్, మొయిజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పాత కక్షలతో కత్తితో వ్యక్తిపై దాడి


కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని జోగినిపల్లి గ్రామంలో పాత కక్షలతో ఒక వ్యక్తి మరో వ్యక్తి పై కత్తితో దాడి చేసినసంఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నల్ల నవీన్, ముక్కెర గంగారెడ్డి మధ్య గత కొంతకాలంగా పాత కక్షలున్నాయి. గత ఐదు నెలల క్రితం సైతం ఇద్దరు మధ్య గొడవ నెలకొంది. ఈ క్రమంలో గురువారం గ్రామంలోని బస్టాండ్ వద్ద గంగారెడ్డి టీ తాగుతున్న సమయంలో నవీన్ కత్తితో దాడి చేశారు. ఈ దాడిలో గాయపడ్డ గంగారెడ్డిని చికిత్స నిమిత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం కోలనూర్ గ్రామంలో నాగార్జున కావ్య లా వివాహ వేడుకలలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు వారి వెంట బిజెపి నాయకులు పుల్ల సదయ్య తదితరులు పాల్గొన్నారు

## మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఐకెపి ఎపిఎం సంపత్ అన్నారు. పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేటలో గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలకు సబ్సిడీపై కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఉచిత శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ ధనలక్ష్మి, సీసీ సతీష్, సీఏ కవిత, రమ్య, ట్రైనర్ లావణ్య, పంచాయితీ కార్యదర్శి తిరుపతి, కొమ్ము అభిలాష్, హెచ్ఎం షమీఖాన్, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

-అనాథలకు అన్నదానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్ర రోడ్డు, రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా ఆర్టీఏ సభ్యులు మంథని సురేష్ ఆధ్వర్యంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో అనాథలకు పండ్లు పంపిణీ చేశారు. అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఎన్ఎస్‌యుఐలో చురుకుగా పని చేసిన పొన్నం ప్రభాకర్ సేవలను గుర్తించి కరీంనగర్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ టికెట్ కేటాయించగా గెలిచి తెలంగాణ ఉద్యమంలో విశేషంగా పోరాటం చేశారని అన్నారు. పార్లమెంటులో తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పొన్నం ప్రభాకర్ పోరాడారని కొనియాడారు. రాష్ట్ర మంత్రిగా నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్న గొప్ప వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని అన్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్‌డిఎల్, ఎల్‌హెచ్‌డి ఆపరేటర్లకు సి నుంచి బి గ్రేడ్‌కై ఇంటర్వ్యూ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియా వకీలుపల్లి గనిలో ఉన్న ఎస్‌డిఎల్, ఎల్‌హెచ్‌డి ఆపరేటర్లకు సి నుంచి బి గ్రేడ్‌కై అర్హత కలిగిన ఉద్యోగులకు గని ఏజంట్ కార్యాలయంలో గురువారం ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలో అర్హత కలిగిన ఇద్దరు ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వకీలుపల్లి గని ఏజంట్ ఎ.నెహ్రూ, ఏరియా ఇంజనీర్ నరసింహా రావు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, అఫిషియేటింగ్ మెనేజర్ తిరుపతి, డివైపిఎం శ్యాం ప్రసాద్ తదితరులున్నారు.

## పలు అభివృద్ధి పనులకై కలెక్టర్ కు వినతి చేసిన జువ్వాడి

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గం లోని పలు అభివృద్ధి పనుల కోసం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు గురువారం జగిత్యాల కలెక్టర్ కార్యాలయంలో సమావేశమయ్యారు.కోరుట్ల పట్టణంలోని సహాయ రవాణాఅధికారి (ఆర్టీవో )కార్యాలయానికి ఐదు ఎకరాల స్థలం కేటాయించాల్సిందిగా విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. కోరుట్ల నియోజకవర్గంలో ఇటీవల కురిసిన వర్షం, ఈదురుగాలుల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చూడాలని కోరారు.ఈ సమావేశంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి లు పాల్గొన్నారు.

## సనాతన ధర్మ ధ్వజం వద్ద సంబరాలు

జగిత్యాల్ టౌన్ ప్రభాతవార్త:



ఆపరేషన్ సింధూర్ లో ఉగ్రవాదుల దాడులపై దాడులు చేసి వంద మందిని ఉగ్రవాదులను అంతం చేసిన సాయుధ సైనిక దళాల కు మద్దతుగా జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంప్ లో గల సనాతన ధర్మ ధ్వజం వద్ద గురువారం విజయోత్సవం సంబరాలు నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేసి టపాసులు పేల్చారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.పహల్గాం దాడులకు వ్యతిరేకంగా ఆపరేషన్ సిందూరం చేపట్టిన భా రత సైన్యం కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు . ప్రపంచమే ఆశ్చర్యపోయేలా దాడులు చేసిన భారత సైన్యానికి అందరం అండగా నిలవాలి అన్నారు.

# ఆపరేషన్ "సింధూర్"ను ఎగతాళి చేసిన ప్రొఫెసర్ పై చర్యలు తీసుకోవాలి

**ప్రో. సుజాతపై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలి**

**జగిత్యాల పోలీసులకు భారత్ సురక్ష సమితి నాయకుల పిర్యాదు**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ఆపరేషన్ సిందూర్ పై అవమానించేలా పేస్ బుక్ లో పోస్ట్ చేసిన కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్. సూరేపల్లి సుజాత పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారత్ సురక్ష సమితి నాయకులు జగిత్యాల టౌన్ సిఐ వేణుగోపాల్‌కు పిర్యాదు చేశారు. గురువారం భారత్ సురక్ష సమితి నాయకులు శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత పై దేశ ద్రోహి కేసు నమోదు చేయాలని జగిత్యాల పట్టణ సి ఐ వేణు గోపాల్ ను కోరారు. ఈ సందర్భంగా బి ఎస్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో శాతవాహన యూనివర్సిటీ ప్రొ. సూరేపల్లి సుజాత ఆమె పేస్ బుక్ లో పెట్టిన ఓ పోస్టు ఇండియన్ ఆర్మీ, దేశ ప్రజల మనోభావాలను కించపరిచే విధంగా ఉందనీ, ఆమె తన సామాజిక మాధ్యమంలో ప్రజలను రెచ్చగొట్టే విధంగా "సిందూరం" అంటే రక్త సిందూరం లాంటిదా? నేవేదో భక్తి, పూజ, శుభానికి సంకేతం అనుకునేదాన్ని... యుద్ధాలు శవాలను, శకలాలను మిగులుస్తాయి కానీ శాంతిని కాదు అంటూ ఆమె ఫేస్బుక్లో బుధవారం పోస్టు చేయాడన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆ పోస్టుపై దేశ ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారని తెలిపారు. మరో వైపు ఆపరేషన్ సిందూర్ను ఎగతాళి చేసిన ప్రొ. సుజాత ముమ్మాటికి దేశ ద్రోహిఅని చెబుతూ ఆపరేషన్ సిందూర్ ను తప్పుబట్టేవిధంగా ఆమె వ్యవహరించిన తీరు దుర్మార్గమని ఆమె రాష్ట్ర విద్యాకమిషన్ సభ్యు రాలిగా ఉండి సుజాత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆమె పై దేశ ద్రోహి కేసు నమోదు చేసి వారి పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని రాజు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఏ సీ ఎస్ రాజు, పుప్పాల సత్యనారాయణ, సింగం గంగాధర్, అక్కినపెల్లి కాశీనాధం, చిట్ల గంగాధర్ , బోందుకురీ శ్రీనివాస్, కొత్తకొండ బాలన్న, రామచంద్రం , గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా ధాన్యం సేకరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ధాన్యం సేకరణ సజావుగా నడుస్తుందని జిల్లా సహకార అధికారి సి. హెచ్. మనోజ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం నాడు జగిత్యాల వ్యవసాయ మార్కెట్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సన్ఘము లి., జగిత్యాల ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ధర్నా చేసిన నేపథ్యంలో గురువారం నాడు జిల్లా సహకార అధికారి, జిల్లా పౌరసరఫరాల అధికారి, జితేంద్ర ప్రసాద్ చల్ గల్ మార్కెట్ యార్డ్ ను సందర్శించినారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి ఒక ప్రకటన జారీ చేశారు. చల్ గల్ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లుకు తరలించినట్టు, ఈ అంశం లో రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లనట్టు జిల్లా సహకార అధికారి ఆ ప్రకటన తెలిపారు. జిల్లాలో గన్నిల కొరత లేదని రైతులకు తగినన్ని గన్నీలు అందుబాటులో ఉన్నట్టు జిల్లా సహకార అధికారి వివరించారు. గురువారం నాడు జిల్లాలో 1,52,000 క్వింటాల ధాన్యం కొనుగోలు చేసినట్టు ధాన్యం సేకరణలో జగిత్యాల జిల్లా రాష్ట్రంలో ఐదవ స్థానంలో ఉన్నట్లు జిల్లా సహకార అధికారి పేర్కొన్నారు.

## సనాతన ధర్మ ధ్వజం వద్ద విజయోత్సవం చేసుకుంటూ స్వీట్లు పంపిణ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



ఆపరేషన్ సింధూర్ లో ఉగ్రవాదుల దాడులపై దాడులు చేసి వంద మందిని ఉగ్రవాదులను అంతం చేసిన సాయుధ సైనిక దళాల కు మద్దతుగా జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంప్ లో గల సనాతన ధర్మ ధ్వజం వద్ద విజయోత్సవం చేసుకుంటూ స్వీట్లు పంపిణీ చేసి టపాసులు పేల్చారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. పహల్గాం దాడులకు వ్యతిరేకంగా ఆపరేషన్ సిందూరం చేపట్టిన భా రత సైన్యం.. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు. మనదేశ ప్రజలంతా గర్వపడాల్సిన రోజు ఇది. టెర్రరిస్టులు మరోసారి మనదేశంపై దాడిచేస్తే ఎలా ఉంటుందోననే భయాన్ని చూపించారు. ప్రపంచమే ఆశ్చర్యపోయేలా దాడులు చేసిన భారత సైన్యానికి అందరం అండగా నిలవాలి అన్నారు.

## ఔదార్యం చాటుకున్న హోటల్ యజమాని

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో చల్ గల్ సమీపంలో ఎస్ ఎం ఎస్ హోటల్ ఎదురుగ గత రాత్రి తెల్లవారుజామున 4 గం.లకు ద్విచక్ర వాహనంతో డివైడర్ ను ఢీకొని పడిపోగా గమనించిన హోటల్ యజమాని సుమారుద్దీన్ ఆజాద్ 108 సమాచారమిచ్చి హాస్పిటల్ కు తరలించారు అనంతరం డివేడర్ల మధ్యలో ఓ కవర్ కనిపించడంతో అందులో గాయపడిన వ్యక్తికి సంబంధించిన రూ. 1 లక్ష 50 వేల ఉండగా జమ్ము కాశ్మీర్ కి చెందిన సోను రాజ్ పుత్ సంబంధించిన డబ్బులుగా గుర్తించి వారిని పిలిపించి డబ్బులు తిరిగి ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్నాడు హోటల్ యజమాని సుమారుద్దీన్ వెంట ఆజాద్ సోహెల్ నోమాన్ తదితరులు ఉన్నారు.

## తాగునీటి సమస్యపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్యలు రావద్దని, ప్రతీ ఇంటికి తాగునీటి సరఫర సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మండలాల వారీగా వివిధ శాఖల అధికారులు తాగునీటి సరఫరాపైన ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకున్నారని యాక్షన్ ప్లాన్ గురించి గురువారం కలెక్టరెట్‌లోని కాన్ఫరెన్స్ హల్ లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏ ఒక్క గ్రామంలో తాగునీటి సమస్యలు రాకుండా సంబంధిత శాఖల అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండలాల వారీగా ఎలాంటి తాగునీటి వనరులు ఉన్నాయి? అందులో నీటి నిల్వలు ఎంత మేరకు ఉన్నాయని, వేసవి కాలం అంతా అవి సరిపోతాయా, ఒకవేళ సరిపోక పోతే తీసుకోవాలిసిన ప్రత్యామ్నాయ చర్యల గురించి ఇరిగేషన్, పంచాయతీరాజ్ మున్సిపాలిటీ అధికారులతో క్షుణ్ణంగా కలెక్టర్ సమీక్షించారు. ఎక్కడైనా మోటార్, పైప్‌లు రిపేర్‌లువస్తే తనదృష్టికి తీసుక వచ్చి మరమ్మత్తు పనులను చేయించాలన్నారు

## దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

రఘునాథపల్లి, మే 8 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలకేంద్రంలో దుర్గామాత ఉత్సవాల సందర్భంగా గురువారం స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు వై.కుమార్ గౌడ్, మండల కొ ఆర్డినేటర్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, మార్కెట్ మాజీ డైరెక్టర్ నూనేముంతల యాకస్వామి గౌడ్, యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, జిల్లా యువజన నాయకులు లోక్కుంట్ల సృజన్ కుమార్, మర్కాల మహేందర్, ఏడ్ల బాలరాజు, బాల్నే పరశురాములు, ముప్పిడిసాంబ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## బాలపెల్లిలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ బాలపెల్లి గ్రామంలో గురువారం రోజున పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా 131 తెల్ల జాతి పశువులకు 138 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది అనంతరం అధికారులు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మ క్రిమి సూక్ష్మ క్రిజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని రైతులకు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వాసు పావాని వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్లు గంగాధర్ విశాల్ నరేష్ ఆఫీస్ సబార్డినేట్స్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

## లైసెన్స్ సర్వేయర్లు శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

లైసెన్సు సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం) ఒక అంశంగా ఉండి కనీసం అరవై శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటిఐ నుండి డ్రాఫ్ట్ మన్ (సివిల్), డిప్లమా సివిల్, బీటెక్ సివిల్ లేదా ఇతర సమానమైన విద్యా అర్హత కలిగి ఉండాలి. శిక్షణ ఫీజు ఓసి అభ్యర్థులకు రూ. 10,000/ లు, బీసీ అభ్యర్థులకు రూ. 5,000/లు, ఎస్సీ /ఎస్టీ అభ్యర్థులకు రూ. 2,500/ చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో మొత్తం 50 పనిదినాలలో తెలంగాణ అకాడమీ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9849081489: 732634404 9441947339 లకు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ భూమి బహిరంగ వేలం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ రాజారాజేశ్వర స్వామి దేవాలయం వాణి నగర్ యొక్క సర్వే నెంబర్ 171 లోని 2 ఎకరాల స్థలాన్ని లీజుకు ఇచ్చుట కొరకు ఈనెల 13 తేదిన దేవాలయం ప్రాంగణం నందు బహిరంగ వేలము నిర్వహిస్తున్నామని దేవాలయ కాలనీరువాహణాధికారి పెండ్యాల వామన్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారుఆసక్తి గల వారు క్రింది నెంబరును సంప్రదించగలరు +91 91 33 8575 48 సంప్రదించ గలరని ఆయన పేర్కొన్నారు

# పదవుల కోసం ఆరాటంతో కాంగ్రెస్ లోకి వలస

మెట్ పల్లి,ప్రభాతవార్త:



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మెటుపల్లి డివిజన్ పరిధిలో కొందరు ఇతర పార్టీల నాయకులు పదవుల పై ఆరాటంతో కాంగ్రెస్ లోకి చేరి నీతులు చెప్పడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మెటుపల్లి మండల,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తిపిరెడ్డి అంజిరెడ్డి,జెట్టి లక్ష్మణ్ లు అన్నారు.పట్టణంలోని జువ్వాడి భవన్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..బుధవారం జరిగిన జగిత్యాల జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ కార్యకర్తలు వలస వచ్చారని మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కూన గోవర్ధన్ చేసిన వ్యాఖ్యలు సరికాదని,బిఆర్ఎస్ నుండి వలస వచ్చినట్టుగా కాంగ్రెస్ లోకి వచ్చి కాంగ్రెస్ పార్టీలో ఉన్నత స్థాయి పదవులు అనుభవిస్తున్న కూన గోవర్ధన్ మాటలను కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉండి,ఇప్పుడు చోటామోటా లీడర్లను వెంటేసుకొని నేనే కాంగ్రెస్ పార్టీకి అసలు సిసలైన కార్యకర్త అని చెప్పుకుంటూ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని తిప్పిరెడ్డి అంజిరెడ్డి,జెట్టి లక్ష్మణ్‌లు హెచ్చరించారు.ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుల్లూరు వెంకటేష్,సేవాదళ్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్,కిసాన్ సెల్ అధ్యక్షుడు బొడ్ల ఆనంద్,అజయ్ రెడ్డి,ఆనంద్,ఈశ్వర్, జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మ ధ్వజం వద్ద విజయోత్సవం సంబరాలు

జగిత్యాల్ టౌన్ ప్రభాత వార్త:



ఆపరేషన్ సింధూర్ లో ఉగ్రవాదుల దాడులపై దాడులు చేసి వంద మందిని ఉగ్రవాదులను అంతం చేసిన సాయుధ సైనిక దళాలకు మద్దతుగా జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంప్ లో గల సనాతన ధర్మ ధ్వజం వద్ద గురువారం విజయోత్సవం సంబరాలు నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేసి టపాసులు పేల్చారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.పహల్గాం దాడులకు వ్యతిరేకంగా ఆపరేషన్ సిందూరం చేపట్టిన భా రత సైన్యం కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు . ప్రపంచమే ఆశ్చర్యపోయేలా దాడులు చేసిన భారత సైన్యానికి అందరం అండగా నిలవాలి అన్నారు.

## సిఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి కన్వేయన్స్ డ్రైవర్లకు సిఎంపిఎఫ్ పాసు పుస్తకాలు ఇవ్వాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆర్జీ 1 కార్యదర్శి మెండే శ్రీనివాస్ గురువారం సింగరేణి ఆర్జీ 1 డివైజిఎంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కొన్ని కన్వేయన్స్ వాహనాల డ్రైవర్లకు గత 2, 3 సంవత్సరాలుగా వేతనాల నుంచి సిఎంపిఎఫ్, పెన్షన్ డబ్బులను కట్ చేస్తున్నారని, కానీ వాటికి సంబంధించిన వివరాల పాస్ పుస్తకాలను నేటికి డ్రైవర్లకు ఇవ్వలేదని అన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకొని తక్షణం పాస్ పుస్తకాలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బలుసు రవి, కన్వేయన్స్ డ్రైవర్లు పి.రవీందర్, ఎం.నరేష్, యు.తిరుపతి, డి.అంజయ్య, యు.శేఖర్, పి.నాగరాజు, ఎ.సాగర్, ఎస్కె.జావిద్, సందీప్, రాకేష్, వికాస్, కె.మల్లేష్ తదితరులున్నారు.

## రామన్నపేటలో మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

చందుర్తి మే 8 ప్రభాతవార్త:



రాష్ట్రమంత్రి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రత్యేక కృచేసిన పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో గురువారం రాత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమరాజు కనకరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కోసి జన్మదిన వేడుకలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ముదుగంపల్లి కిషన్,తిప్పని శంకర్,దుమ్మ బాబు,హనుమంతు, నారాయణ,పోశెట్టి ,శ్రీకాంత్ రెడ్డి,భూమయ్య,జితేందర్, హనుమంత్ రెడ్డి,దుమ్మ శంకర్, మహేష్, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## మామిడి పండ్ల కొరకు కార్బైడ్ అక్రమ నిల్వలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:






జగిత్యాల పట్టణంలోని తీన్ కాని చౌరస్తా వద్ద ం లో పోలీసులు ఫుడ్ సేఫ్టీ అధికారుల గురువారం తనిఖీలు నిర్వహించారు . తిని కనీ ప్రాంతంలో గోదాము ఏర్పాటు చేసుకొని మామిడి పండ్ల కొరకు న్యూస్ పేపర్ తో పాటు రెండు రకాల కార్బైడ్ ప్యాకెట్లు గల బాక్స్నరు పట్టుకున్నారు సుమారు పది బాక్స్లను ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టుకున్నారు పరీక్షల నిమిత్తం తరలించారు నిషేధిత కార్బైడ్ ప్యాకెట్లను నిల్వ ఉంచారని అనుమానిస్తున్నారు మామిడి పండ్లు చేయడానికి వినియోగించే రసాయనిక ప్యాకెట్లు పట్టుకున్నారు , వాటిని పరిశీలించిన అనంతరం పూర్తి విషయాలు తెలియనున్నాయి. ఇందులో ఫుడ్ సేఫ్టీ అధికారి శాఖ శేఖర్ ఎస్సై కిరణ్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# మెట్‌పల్లి వార్త



## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో గురువారం రోజున శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. పురోహితులు చక్రపాణి మాధవాచార్యులు గోవిందుల అంజయ్య ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అనంతరం కళ్యాణం నిర్వహించారు. అలాగే భక్తులకు జాతర కార్యక్రమం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కమిటీ యువజన సంఘాలు మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను కలిసిన కాంగ్రెస్ నాయకులు

మల్లాపూర్,ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మల్లాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శశి కుమార్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలపై వివరించడం జరిగిందని,రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల మరియు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందాలని దానిలో కీలక పాత్ర ఎంపిడిఓ దేనని ఈ సందర్భంగా తెలియజేశారు.తదనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల శ్రీనివాస్ ఎంపీడీవో కు సాల్వతో సన్మానం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల వినోద్ నూతిపల్లి అజయ్ పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ లో మార్కులు తక్కువ వచ్చాయని విద్యార్థిని ఆత్మహత్య

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ఇంజనీరింగ్ చదువుతున్న కన్నెవేని సంజన రెడ్డి మార్కులు తక్కువ వచ్చాయని మనస్థాపంచింది బుధవారం రాత్రి ఆత్మహత్య చేసుకుంది. టౌన్ ఎస్సై మన్మధరావు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపులో నివాసం ఉంటున్న కన్నవేణి మల్లారెడ్డి కూతురు సంజన రెడ్డి హైదరాబాదులో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం పూర్తి కాగా మార్కులు తక్కువ వచ్చాయని మనస్థాపం చెంది ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తండ్రి మల్లారెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసు లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మండల టాపర్ లను అభినందించిన ఎస్పీ మహేష్




.ఎల్లారెడ్డిపేట మే 8,ప్రభాత వార్త

ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో మండల ర్యాంకులు సాధించిన పెరుమాండ సుస్వరా 580,నీరటి నందిక 562,ఏనాగుర్తి నవనీత్ 559, బద్ది పడిగే అభినవరెడ్డి 556, జొన్నల స్నేహిత్ చరణ్ 552,దిమ్మటి సంజన 550,చల్ల సాత్వికరెడ్డి 550 లను రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ బి గితే అభినందించారు. మారుమూల ప్రాంతములో కార్పొరేట్ సంస్థ లకు ధీటుగా 32 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు సాధించడంతో కరెస్పాండంట్ మిట్టపల్లి లక్ష్మీ నారాయణను ఎస్పీ అభినందించారు అనంతరం మండలవనరుల కేంద్రములో మండల విద్యాధికారి గాలిపెల్లి కృష్ణహరి విద్యార్థులను అభినందించింది గమ్యాన్ని ఏర్పారుచుకొని ముందుకు సాగాలని సూచించారు.


## జగదాంబ సేవాలాల్ మహారాజ్ విగ్రహాల తయారు

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం బావుసింగ్ నాయక్ తండా, భూక్య తండా గ్రామల గిరిజన ప్రజలు సంయుక్తంగా నిర్మిస్తున్న గిరిజన ప్రజల ఆరాధ్య దైవం జగదాంబ ఆలయనికి జగదాంబ సేవాలాల్ మహారాజ్ విగ్రహాల తయారీ కొరకు గురువారం రోజు విగ్రహ తయారీ శిల్పికి 100000 లక్ష రూపాయలు భయానా ఇవ్వడం జరిగిందాని విగ్రహాల తయారీకి మొత్తం రెండు లక్షల డేబ్బది ఐదు వేల రూపాయలు అవుతాయని రెండు గ్రామాల ప్రజలు తెలియజేశారు కార్యక్రమంలో గుగులోతు శ్రీరాం నాయక్, మాలోత్ మదన్, గుగులోతు తిరుపతి నాయక్,గుగులోతు రాములు నాయక్,తులసి రాం,పిర్యా,లకావత్ శ్రీనివాస్,గుగులోతు దేవేందర్ నాయక్ గ్రామాల ప్రజలు ఉన్నారు

## వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం



గంభీరావుపేట, ప్రభాతవార్త:

బ్రహ్మోత్సవాలలో భాగంగా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం గురువారం రాత్రి వైభవంగా జరిగింది. ముందుగా మంగళ ధ్వని, సుప్రభాతం, భగవతారాధన, నిత్య ఉపాసనం, ఎదుర్కోలు, అశ్వవాహన సేవ తదితర పూజా కార్యక్రమాల అనంతరం వేద పండితులు స్వామివారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని మంగళ హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ నాగపురి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు.

## శ్రీకాంత్ ను సన్మానించిన మహిళలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



నూతనంగా ఎన్నికైన బీజేపీ అధ్యక్షులు దుమల శ్రీకాంత్ ను మహిళలు ఘనంగా సన్మానించారు. బుధవారం రాత్రి సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ లో శాంతినగర్ మహిళా బృందం ఆధ్వర్యంలో దుమాల శ్రీకాంత్ సిరిసిల్ల పట్టణ బిజెపి అధ్యక్షుడి గా నియామకం అయిన సందర్భంగా కేకు కట్ చేసి ఘనంగా సన్మానించారు.

## ఘనంగా పొన్నం బర్త్డే వేడుకలు..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ అధ్యక్షులు చుక్క రాజశేఖర్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ బర్త్డే వేడుకలను మండల కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. అలాగే తంగళ్ళపల్లి గ్రామ పంచాయతీ సిబ్బందికి చుక్క రాజశేఖర్ పొన్నం బర్త్డే ను పురస్కరించుకొని నూతన వస్త్రాలను అందించారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ కలకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని,భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింగం గౌడ్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మునిగేల రాజు, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ సత్తు శ్రీనివాసరెడ్డి, తంగళ్ళపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఏగుర్ల ప్రశాంత్, సిరిసిల్ల అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్చార్జ గుగ్గిళ్ళ అభినయ్,తంగళ్ళపల్లి మాజీ సర్పంచ్ ఆసాని సత్యనారాయణరెడ్డి,జూపల్లి రాజేశ్వర్ రావ్,బైరి రమేష్,గుగ్గిళ్ళ భరత్,ఎడ్ల తిరుపతి,గణాధి కిషన్,పెద్దూరి తిరుపతి, మచ్చ శ్రీనివాస్, సుద్దాల శ్రీనివాస్,రాపల్లి ఆనందం, సుద్దాల కరుణాకర్, ముక్క శ్రీనివాస్, బండి పరశురాం,చేన్నమనేని ప్రశాంత్,బొద్దుల రాజేష్,పయ్యావుల శ్రీనివాస్, పయ్యావుల విజయ్, సామల రమేష్, ఎడమల ప్రతాపరెడ్డి,హమీద్,మహిళా కాంగ్రెస్ భాగ్యలక్ష్మి, శోభ,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## కేటీఆర్ సేన మండల అధ్యక్షునిగా నందగిరి

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



కేటీఆర్ సేన తంగళ్ళపల్లి మండల అధ్యక్షులుగా నందగిరి భాస్కర్ గౌడ్,మండల సోషల్ మీడియా అధ్యక్షులుగా పిట్ల విన్నుబాబు ను కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ నియమించారు.ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్,విన్ను బాబు లు మాట్లాడుతూ తమ పై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ కు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి దుర్మార్గాలను,మోసాలను ఎప్పటికప్పుడు ప్రజల్లో ఎండగడతామన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రజాపాలన కాదు,అసమర్ధ పాలనని ప్రజలకు అర్థమైంది అన్నారు.తెలంగాణకు కేసిఆర్ నాయకత్వమే శ్రీరామ రక్షా అని పేర్కొన్నారు.కేటీఆర్ సేన బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.

## ఘనంగా పొన్నం జన్మదిన వేడుకలు



గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు గురువారము గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ హమీద్, పాపా గారి రాజు అధ్యక్షతన స్థానిక అమరవీరుల స్తూపం ప్రధాన రహదారిలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంత్రి జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాలను లెక్కచేయకుండా రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం సొంత పార్టీ పైనే నిరసనలు ధర్నాలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర సాధన కు కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సోషల్ మీడియా శంకర్, ఏ ఎం సి డైరెక్టర్ ప్రభాకర్, మండల యూత్ అధ్యక్షులు గంగి స్వామి, దేశెట్టి రాజశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మణ్, శ్రీనివాస్, భాస్కర్, మహేందర్, ప్రవీణ్, భాస్కర్, సురేష్, మాజీ సర్పంచ్, బాలయ్య, సీనియర్ నాయకులు నుశ్రాతుల్లా, యదుల్, జంగం రాజులు, లచ్చయ్య, బంగ్లా రాజు గౌడ్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## మండల సమస్యలు పరిష్కరించాలి



ఇల్లంతకుంట,ప్రభాతవా ర్త

మండలములో ఉన్న సమస్యలు పరిష్కరించాని ఎం ఆర్ పి ఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి,ప్రభుత్వ డిగ్రీ కళాశాల,బస్ స్టాండ్ ఆవరణలో సులబ్ కాంప్లెక్స్ నిర్మాణాలకు కృషి చేయాలని కోరారు.గతములో అనేక సార్లు యువజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార, ఆమరణ నిరాహార దీక్షలు, ధర్నాలు, రాస్తా రోకోలు చేపట్టామని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో అసంపూర్తి ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా అధికారులను ఆదేశించాలని సూచించారు.

## ఘనంగా మంత్రి ప్రభాకర్ జన్మదిన వేడుకలు



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ చౌక్ లో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, పీసీసీ సభ్యుడు సంగీతం శ్రీనివాస్, సూర్య దేవరాజ్, ఆకునూరి బాలరాజ్, యేల్ల లక్ష్మీనారాయణ , నాయక్, కళ్యాణ్, గౌతమ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఆపరేషన్ సింధూర్ మద్దతుగా కాంగ్రెస్ ర్యాలీ

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త

పాకిస్తాన్ పై భారతదేశం చేసిన సింధూర్ ఆపరేషన్ మద్దతుగా పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అమాయకులను బలి తీసుకున్న చర్యకు ప్రతి చర్యగా అర్ధరాత్రి రాత్రి 20 నిమిషాలలో పాకిస్తాన్ పై చర్య తీసుకోవడం జరిగిందన్నారు. భారతదేశ సైనికులకు కాంగ్రెస్ వందనాలు తెలియజేసిందన్నారు. ఈ సమయంలో పార్టీలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యంగా సైనికులకు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, పిసిసి నాయకులు సంగీతం శ్రీనివాస్, జిల్లా గ్రంథాల చైర్మన్ నాగుల సత్యనారాయణ, సూర్య దేవరాజ్, ఆడెపు చంద్రకళ, ఆకునూరి బాలరాజ్, రాపల్లి కళ్యాణ్, నాయకులు

# ఆరోగ్య తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- రైతుల పేరుతో రాజకీయాలు సరికాదు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వేములవాడ, ప్రభాతవార్త:



ఆరోగ్య తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 19లక్షల 99వేల విలువల గల 53 సిఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యాలకు పెద్దపీట వేస్తూ ఆరోగ్య శ్రీ పరిమితిని 10లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా, ఎల్ఓసి ద్వారా ఇప్పటి వరకు 20 కోట్ల పైచిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే వేములవాడ ఏరియా ఆసుపత్రిలో వైద్య పరంగా పేదలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని, నియోజక వర్గ ప్రజలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నూతనంగా రుద్రంగి మండల కేంద్రంలో 1కోటి 43లక్షలతో, ఫాజుల్‌నగర్‌లో 1కోటి 43లక్షలతో ఆసుపత్రి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

### రైతుల పేరుతో రాజకీయాలు సరికాదు

రైతుల పేరుతో రాజకీయాలు సరికాదని, వడ్ల కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా నడుస్తుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. వర్షం పడి తడిసిన ధాన్యాన్ని కూడా తప్పకుండా కొనుగోలు చేస్తామని, కొందరు కావాలని రైతుల ముసుగులో రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ హయాంలో జరిగిన కొనుగోలు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో కొనుగోలు జరిగిన తీరును రైతులు గమనించాలని, రైతులను అడ్డం పెట్టుకొని రాజకీయాలు మానుకోవాలని సూచించారు.

# జిల్లాలో 428 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

-19,17, 940 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు

అదనపు కలెక్టర్ బి ఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లాలో 428 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో 19,17, 940 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు అద నపు కలెక్టర్ బి ఎస్ లత పేర్కొన్నారు. అదనపు కలెక్టర్, జగిత్యాల అధ్యక్షతన జిల్లా సమీకృత కార్యాలయము నందు గురువారం యాసంగి 2024 25 కి సంబందించి వరి ధాన్యం కొనుగోలు పై క్షేత్ర స్థాయి సిబ్బందితో సమీక్షా సమావేశము నిర్వహించి నారు. అదనపు కలెక్టర్ బిఎస్ లత సమావేశ ములో మాట్లడుతూ 428 దాన్యం కొనుగోళ్ళ కేంద్రాలలో ఇప్పటివరకు 26557 రైతుల దగ్గర నుండి కొనుగోలు చేసిన వరిధాన్యం మొత్తం 1917940.00 క్వింటాల్ లు కొనుగోలు చెయ్యడం జరిగిందని తెలిపినారు ఇందులో 26516 రైతుల వద్ద నుండి దొడ్డురకం 1914 790.00 క్వింటాల్ మరియు 41 రైతుల దగ్గర నుండి సన్న రకం వరిధాన్యం 3150.00 క్వింటాల్ లు కొనుగోలు చెయ్యడం జరిగిందని తెలిపినారు. దానికి గాను 26557 రైతుల బ్యాంకు ఖాతాలో 303.57 కోట్ల రూపాయిలు జమ చెయ్యడం జరిగిందని తెలిపినారు. తదుపరి దీనికి సంబంధించి పౌరసరఫరాల క్షేత్రస్థాయి సిబ్బంది రోజువారీ వారి పరిధిలోని వరిధాన్యం



కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్య వేక్షిస్తూ రైతులకు వరిధాన్యం అమ్ముకోవడములో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసు కుంటూ తగు నివేదికలు సమర్పించాలని కొనుగోలు కేంద్రాలలో రైస్ మిల్లులో సరిపడు హమలిలను సమ కూర్చుకునెల తగు చర్యలు చేపట్టాలని అదేశించినారు. ఇట్టి సమావే శములో జిల్లా పౌరసరఫరా అధికారి, జగిత్యాల జిల్లా మేనేజర్ పౌరసరఫరా సంస్థ జగిత్యాల శ్రీయుత జిల్లా సహకార శాఖ అధికారి, జగిత్యాల పౌరసరఫరా క్షేత్రస్థాయి సిబ్బంది మరియు పాల్గొన్నారు.

# రోడ్డుపై పారుతున్న మురుగు

-పట్టించుకోని అధికారులు

-ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

కోనరావుపేట, ప్రభాతవార్త:



కొనరావుపేట మండలం నిమ్మపల్లి పంచాయతీ పరిధి గొల్లపల్లి ప్రధాన రోడ్డుపై మురుగు ఏరులై పారుతుంది. ఈ క్రమంలో వాహనాల రాకపోకలకు, కాలినడకన వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదిలా ఉంటే స్థానికంగా ఉన్న గ్రామస్తులకు దుర్వాసనతో అవస్థలు పడుతున్నారు. మురుగు కారణంగా దోమలు, ఈగలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో రోగాల బారిన పడే అవకాశాలున్నాయి. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. వెంటనే మురుగు రోడ్డుపై చేరకుండా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు అధికారులను కోరుతున్నారు.

## పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పిన

# ఆర్మీ జవాన్లకు అభినందనలు

### జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ గౌడ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

పహేల్గాం హత్యాకాండకు ప్రత్యేకంగా పాకిస్తాన్ తీవ్రవాద శిబిరాలపై దాడులను విజయవంతంగా నిర్వహించిన భారత ఆర్మీ జవాన్లకు అభినందనలని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో భారత జవాన్లకు సంఘీభావంగా ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ తీవ్రవాదాన్ని ప్రోత్స హిస్తూ భారత దేశాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తున్న పాకిస్థాన్ కు మన భారతదేశం గట్టి బుద్ధి చెప్పడం భారతీయులందరికీ గర్వకారణం అన్నారు. సామాన్య ప్రజలకు ఆస్తులకు నష్టం వాటిల్లకుండా కేవలం తీవ్రవాద శిక్షణ శిబిరాలనే లక్ష్యంగా చేసుకొని వాటిని సమర్ధవంతంగా ధ్వంసం చేసిన భారత ఆర్మీ జవాన్ల సామర్థ్యాన్ని కొనియాడారు. తీవ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న భారతదేశానికి, భారత సైన్యానికి ప్రతి భారతీయుడు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ తహసీల్దార్ రామ్మోహన్, టీజీఈ జేఏసీ చైర్మన్ నాగేందర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ కందుకూరి రవిబాబు, గంగరాజం, హరికిరన్, అరుణ, ఆనందరావు, అమరేందర్ రెడ్డి, రాజేశం, శ్రీనివాస్ గౌడ్, వకీల్, హకీమ్, అశోక్ రాజు పలువురు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉద్యోగులు, పెన్షనర్లు



# విద్వేష పూరితమైన పోస్టులు చేయలేదు

### ప్రొఫెసర్ సూరపల్లి సుజాత

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

పేస్‌బుక్‌లో ఎటువంటి విద్వేషాలకు తావిచ్చే పోస్టింగ్స్ పెట్టలేదనీ శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరపల్లి సుజాత ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. అందులో తనకున్న భావ ప్రకటన స్వేచ్ఛలో భాగంగా మాత్రమే ఎటువంటి విద్వేషాలకు తావు లేకుండా పెట్టిన పోస్టుపై బహిరంక్షమాపణ చెప్తున్నాననీ పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు మేధావుల గొంతు నొక్కి మరి మాట్లాడకుండా చేస్తున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో యూనివర్సిటీలో మహిళా ఉద్యోగినిలపై ఇష్టం వచ్చినట్లు కరపత్రాలు పంచిన ఎటువంటి స్పందన రాజకీయ నాయకుల నుంచి ఉండదు, కానీ రాజకీయ స్వలాభం కోసం మాత్రమే ఎంతకైనా తెగిస్తారనే ఈ విషయం ద్వారా అర్థం అవుతుందన్నారు. దేశం భక్తి నాకు ఉందన్నారు. నేను పెట్టిన పోస్టును కావాలనే వక్రీకరించారు. సొంత ఖర్చులతో అనేక స్వచ్ఛంద సేవలు నిర్వహిస్తున్నానను, నాపై తప్పుడు ప్రచారాన్ని ఇకనైనా ఆపండనీ ఆ ప్రకటన ద్వారా తెలియజేశారు.

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకై ఈ నెల 17లోపు దరఖాస్తులు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త:



లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు ఈ నెల 17లోపు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ దరఖాస్తులు ఆహ్వానిస్తుందని, మే 5 నుంచి మీ సేవా కేంద్రాలలో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందవచ్చని, మే 17 లోపు ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మీసేవ కేంద్రాల్లోని సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఇంటర్‌లో గణితంలో 60 శాతం మార్పులు సాధించిన వారు, ఐటిఐ డ్రాఫ్ట్స్ మెన్(సివిల్), డిప్లమా (సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడిరచారు. ఎంపికైన అభ్యర్థులకు 50 పని దినాలలో శిక్షణ ఇస్తామని, శిక్షణ కోసం ఓసి అభ్యర్థులు 10వేల రూపాయలు, బీసీ అభ్యర్థులు 5వేల రూపాయలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 2500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, మరిన్ని వివరాలకు 98490 81489, 7032634404, 9441947339 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు

# తెలిపిన మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు గురువారం హైదరాబాదులోని మినిస్టర్ కోటర్స్ లో గల వారి నివాసంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, అభిమాను వర్గాలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు రాష్ట్ర మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ శ్రీ జి. రాజేశం గౌడ్ ప్రత్యేక అతిథిగా పాల్గొని పొన్నం ప్రభాకర్ ని కలిసి హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జి. రాజేశం గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిలో శ్రీ పొన్నం ప్రభాకర్ సేవలు అపూర్వమైనవని ప్రశంసించారు. ఆయన పలు సామాజిక రంగాలలో చూపుతున్న నిబద్ధత యువతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి.

# ప్రొఫెసర్ సుజాతపై చట్టపరమైన చర్యలు తీసుకోండి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



దేశాన్ని,సైనికుల సాహసాన్ని కించవరుస్తూ "ఆపరేషన్ సింధూర్"ను ఎగతాళి చేసే విధంగా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాతపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు.గురువారం జిల్లా బిజెపి శ్రేణులతో కలిసి ఆయన కరీంనగర్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడిలో 26 మందిని పొట్టన పెట్టుకున్న టెర్రరిస్టులకు గట్టిగా బుద్ది చెప్పేందుకు భారత సైన్యం అత్యంత సాహసోపేతంగా ఆపరేషన్ సింధూర్ పేరిట దాయాది దేశంలోని ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేస్తే, దానిని తప్పుబట్టేవిధంగా ప్రొఫెసర్ సుజాత వ్యవహరించడం దుర్మార్గమని, ఇది ముమ్మాటికి దేశద్రోహమే అన్నారు.రాష్ట్ర విద్యాకమిషన్ సభ్యురాలైన సుజాత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ది చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు.పోలీస్ కమిషనర్ ని కలిసిన వారిలో మాజీ మేయర్ సునీల్ రావు,మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు , మాజీ డిప్యూటీ మేయర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగ్గిళ్లపు రమేష్,పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# కరీంనగర్ వార్త

## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ కొరకు కొట్లాడిన,మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా,స్పందన అనాథవృద్దుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం కరీంనగర్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గడ్డం శ్రీరాములు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు..ఈ సందర్భంగా గడ్డం శ్రీరాములు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడన్నారు.రాష్ట్ర మంత్రిగా బీసీ కులగణన తన ఆధ్వర్యంలో చేపట్టి, అసెంబ్లీలో తీర్మానం చేయించిన వ్యక్తి,రాబోవు కాలానికి ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వంగర అంజనేయులు,కోశాధికారి గజవెల్లి కనకయ్య, ఉపాధ్యక్షుడు ఎలిగేటి శ్రీనివాస్,సలహాదారులు మోర రాజేశం,ఆడపు మునిందర్, నల్ల శ్రీధర్,బొల్లబత్తిని రవిందర్ లు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీఠం..

**-కేజీబీవీలో నూతన భవన నిర్మాణానికి భూమిపూజ**

**-మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి**

మానకొండూర్, ప్రభాతవార్త:

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీఠం వేస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మండల పరిధిలోని శ్రీనివాస్ నగర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నూతన భవన నిర్మాణ పనులకు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షి ంచారు. భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అంతేకాకుండా నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాల లో చదువుకునే విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. ముందుగా పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు పాఠశాల ప్రత్యేక అధికారి స్వప్న, ఉపాధ్యాయులు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.



ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి జనార్దన్‌రావు,మండల విద్యాధికారి మధుసూదనాచారి, స్కూల్ ప్రిన్సిపాల్ స్వప్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గంగుల పుట్టినరోజు వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జన్మదిన వేడుకలు కరీంనగర్ లో గురువారం జరిగాయి.ఉగ్రవాదంపై పోరులో భాగంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సైనిక చర్యకు సంఘీభావంగా తన జన్మదిన వేడుకలకు బదులు సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో గంగుల కమలాకర్ యువత విభాగం సభ్యులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో సుమారు వంద మంది జీకే యూత్ సభ్యులతో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రొడ్డవేణి మధు, మాజీ కొత్తపల్లి మున్సిపల్ చైర్మెన్ రుద్ర రాజు ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు కిషన్ ప్రసాద్ లు పాల్గొని రక్తదానం చేశారు. ఉగ్రవాద నిర్మూలనలో ప్రభుత్వానికి అండగా నిలువాలని తమ అధినేత కేసీఆర్ సూచనలు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు రక్తదానం నిర్వహించామని జీకే యూత్ నేతలు తెలిపారు. సేకరించిన రక్తాన్ని ఆపరేషన్ సిందూర్ సైనిక సహాయార్థం పంపిస్తామన్నారు.

# ప్రాచీన కళలకు ప్రాణం పోద్దాం..

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



తెలంగాణ అనే కళలకు పుట్టినిల్లు. ప్రాచీన కళలు మన సంస్కృతి, సంప్రదాయాలు, జీవన శైలిని ప్రతిబింబిస్తాయి. టీవీలు, ఫోన్లు, ఇంటర్నెట్ వచ్చాక నాటి కలలకు ఆదరణ కరువైంది అని మన్నెంపల్లి మాజీ ఉప సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పొన్నం అనిల్‌గౌడ్ అన్నారు. ప్రాచీన కళలకు ప్రాణం పోసి భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. గ్రామానికి చెందిన 15 మంది చిరుతల కళాకారులు ప్రపంచ రికార్డు ప్రదర్శనలో పాల్గొనేందుకు గురువారం వెళ్లారు. వారికి అవసరమైన కళాత్మక వస్త్రాలను పొన్నం అనిల్‌గౌడ్ తన సొంత ఖర్చులతో అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా 600 మంది కళాకారులు పాల్గొనే ప్రదర్శనలో మన్నెంపల్లి గ్రామ కీర్తిని ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. కళలకు ఆదరణ లేకపోవడంతో కళాకారులు గుర్తింపు కోల్పోతున్నారన్నారు. ప్రాచీన కళలను కాపాడడంతోపాటు కళాకారులకు గుర్తింపు ఇవ్వడానికి తనవంతు సాయం అందిస్తానని వెల్లడించారు. ప్రపంచ రికార్డు ప్రదర్శనలతో గ్రామానికి చెందిన శ్రీ చెన్నకేశవ కళాకారుల సంఘం అధ్యక్షులు నాంపల్లి శంకరయ్య పంతులు రావుల మల్లేశం ఆధ్వర్యంలో కళాకారులు 15 మంది పాల్గొనడం గర్వకారణమని తెలిపారు.కార్యక్రమంలో కళాకారుల సంఘం సభ్యులు దుర్గం జంపయ్య, నాంపల్లి తిరుపతి, కామెరా కనకయ్య, రాజ్ కుమార్, పార్నంది మల్లేశ్, పార్నంది రాజయ్య,దుర్గం శ్రీనివాస్, తాళ్లపల్లి ఎల్లయ్య, తల్లపెల్లి భూమలింగం,బీనవల్లీ బాలయ్య, బీనవల్లి రాజయ్య, అసోద అంజయ్య, ఎడ్ల తిరుపతి రెడ్డి, పోతుగంటి సంపత్, కొలకాని మల్లేశం, సుదగొని శ్రావణ్, బూడిద కిషోర్, పార్నంది సంపత్,కామేర సంపత్, గుంటి రాములు,బీనవల్లి మొండయ్య, నాంపల్లి చంద్రమోళి, సుదగొని వేణు, సానగొండ సది,దరిపల్లి వేణుమార్, సుదగొని సదయ్య, కామెరా నిరంజన్, గీకురు రమేశ్, కొలిపాక శ్రీనివాస్, నాంపల్లి రాజయ్య, కోహెడ సమ్మయ్య, గట్టుగారి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

ప్రభాత వార్త -కోనరావుపేట:



కొనరావుపేట మండల కేంద్రంలో ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు బండి ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆయన ఎంతో పోరాడాడని అన్నారు.మండల కాంగ్రెస్ మండల కార్యదర్శి రాస రవీందర్ రెడ్డి అబ్బుసాని దినేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి...**

మానకొండూరు, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రజల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధిస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల కు చెందిన 64 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మండల అధ్యక్షులు రవీంద్ర చారి, తాహసిల్దార్ విజయ్ కుమార్,ఎంపీడీవో వరలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అందరికి ఆప్తుడు.. మన ప్రభాకర్ అన్న

### ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్బంగా గురువారం భారీ కేకును కట్ చేసి, పంపిణీ చేసారు. ఈ సందర్బంగా సుంకరి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తన వంతుగా చెరగని ముద్ర వేసుకున్న మహోన్నతమైన వ్యక్తి, అందరికి అప్తుడు మన ప్రభాకర్ అన్న అని, ఎన్ఎస్‌యూఐ నాయకుడి నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగిన మహా నాయకుడని, కరీంనగర్ ఎంపిగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం పార్లమెంట్‌లో ప్రాణాలకు తెగించి కొట్లాడిన గొప్ప నాయకుడన్నారు. నాడు ఆంధ్ర నాయకులు పెప్పర్‌స్ప్రే దాడి చేసిన తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ ఎంపిలందరిని ఒక తాటిపై తీసుకువచ్చి సోనియాగాంధీని, ప్రతిపక్ష నేత సుష్మ స్వరాజ్‌ని మెప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడని రమేష్ కొనియాడారు. విద్యార్థి నేతగా అంచలంచెలుగా ఎదిగి నేడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో చురుకైన మంత్రిగా వ్యవహరిస్తున్న గొప్ప నాయకుడని రమేష్ కొనియాడారు. నిరుపేదలకు అండగా నిలుస్తున్న ప్రభాకర్ జన్మదినం సందర్బంగా ఆయన నివాసంలో కేకు కట్ చేసి తినిపిస్తే, ఆయన తిరిగి తనకు తినిపిస్తూ ప్రేమగా రమేష్ అని అనడం చాలా సంతోషకరమన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, వినోద్‌రెడ్డి, మొలుగూరి సదయ్య, పూదరి రేణుక శివకుమార్, ముద్దమల్ల రవి, పంజాల అజయ్, యండి సజ్జు, వాసాల రామస్వామి, యాట్ల అశోక్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# ఎన్నికల ముందు గొర్ల కాపరులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### -- జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య

**కమలాపూర్, ప్రభాత వార్త:**

ఎన్నికల ముందు ప్రభుత్వం గొల్ల కురుమలకు 2 లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య డిమాండ్ చేశారు. స్థానిక యాదవ కమ్యూనిటి హాల్ లో గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం మండల కమిటి సమావేశం కాల్వ కుమారస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం యాదవ, కురుమలను మోసం చేసినట్లే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తోందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో యాదవ, కురుమలకు 2 లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. అయితే అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా హామీని నెరవేర్చలేదని, అవినీతి సాకుతో గొర్రెలివ్వకుండా డిడిల డబ్బులు రిటర్న్ ఇవ్వడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. పశువైద్యశాలల్లో ఎలాంటి మందులు అందుబాటులో లేవని, గొర్రెల కాపరులపై రాష్ట్రవ్యాప్తంగా ఫారెస్టు అధికారుల దాడులు పెరుగుతున్నాయని, రోజురోజుకు గొర్రెల దొంగతనాలు పెరిగిపోతున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని, లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.




# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 58వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పెప్పర్ స్ప్రే ను సైతం ఎదుర్కొని పోరాడిన యోధుడని అన్నారు. ప్రజల మనిషిగా, ఎల్లప్పుడూ ప్రజల గుండెల్లో ఉండే మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దేవుని ఆశీస్సులతో నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవుణ్ణి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, పోడేటి బిక్షపతి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లం రాజరెడ్డి, చెరుపెల్లి రామచంద్రం, కెత్తె రవి, పెరుమాండ్ల పరుశురాములు, వాసాల శ్రీనివాస్, ఇల్లంతకుంట దేవస్థానం డైరెక్టర్ రెక్కల నారాయణ రెడ్డి, గూడెపు మొగిలయ్య, మార్కెట్ డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, ఆకినపెల్లి బిక్షపతి, నెగ్గుల లింగయ్య, కిన్నెర కృష్ణమూర్తి, పుల్ల శోభన్ బాబు, పాక శ్రీనివాస్, మొగిలిచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## హుజూరాబాద వార్త



# ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

రాష్ట్ర బిసి, సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 58వ జన్మదిన వేడుకలు గురువారం హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హుజురాబాద్ లో రక్తదానం, మొక్కలు నాటే కార్యక్రమం, రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి పేరుపొందిన పొన్నం ప్రభాకర్ గౌడ్, మంత్రిగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడంలో ముందున్నారని, కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారని, మరిన్ని గొప్ప పదవులు రావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లి ప్రెసిడెంట్ చల్లూరి రాహుల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్, సీనియర్ నాయకులు సొల్లు బాబు, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల, మహిళా పట్టణ అధ్యక్షురాలు యేముల పుష్పలత, మహిళా మండల అధ్యక్షురాలు పుల్ల రాధ, గోస్కుల నాగమణి, తరుణ్, సంపంగి అరుణ్ కుమార్, మిడిదొడ్డి రాజు, కరీమా, హుజురాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ గౌడ్, మేకల రాజ్ కుమార్, చల్లూరి విష్ణువర్ధన్, పంజాల రాజు గౌడ్, పిట్ట సాయి, బాలు, బన్నీ పాల్గొన్నారు.



# ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 58వ జన్మదిన వేడుకలు బోయినిపల్లి మండల కేంద్రంలో జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కూస రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి టపాసులు పేల్చి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కూస రవీందర్ మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ ఆయురారోగ్యాలతో ఉండాలని, మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని, వేములవాడ రాజరాజేశ్వర స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కూస రవీందర్, మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మిపతి గౌడ్, కాంగ్రెస్ నాయకులు సాంబ లక్ష్మిరాజం, ఏనుగుల కనకయ్య, బోలు మాల శంకర్, నాగుల వంశీ, అనుముల హరికృష్ణ, పిట్టల రమేష్‌తదితరులు ఉన్నారు.



# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు నోటు బుక్కులు, పండ్లు పంపిణీ

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని స్పందన అనాథ శరణలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి అనాథ పిల్లలకు స్వీట్స్, పండ్లు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ నాయకులు, మాజీ ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 58 వ పుట్టినరోజు వేడుకలను స్పందన అనాధాశ్రమంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పొన్నం పోరాట నేపథ్యం మాలాంటి యువతకి ఎంతో మందికి స్ఫూర్తి దాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సాయిని రవి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తోట స్వప్న, మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, పిట్టల శ్వేత రమేష్ యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మహ్మద్ సజ్జు, జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగే శ్రీకాంత్, పాతకాల రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

-- మంత్రి పొన్నంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏఎంసి చైర్ పర్సన్ స్వప్న...

రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను జమ్మికుంట మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం గురువారం కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఎగ్గెటి సదానందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు తదితరులు పాల్గొన్నారు.



# పన్ను వసూలులో మొదటి స్థానంలో నిలిచిన రామగుండం కార్పొరేషన్

గోదావరిఖని,ప్రభాతవార్త:



రామగుండం నగర పాలక సంస్థ ఎర్లీ బర్డ్ ఆఫర్‌లో ఆస్తి పన్ను వసూలు చేయడంలో ఇతర మున్సిపల్ కార్పొరేషన్‌లతో పోలిస్తే ఫస్ట్ ప్లేస్ లో నిలిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025 -26ఆస్తిపన్ను చెల్లించిన వారికి పన్ను మొత్తంలో ఐదు శాతం రాయితీ ప్రకటిస్తూ ప్రభుత్వం ఏప్రిల్ మొదటి వారంలో ఎర్లీ బర్డ్ ఆఫర్ ప్రకటించింది. ఎర్లీ బర్డ్ ఆఫర్ గడువు మొదట ఏప్రిల్ 30తో ముగిసిపోయినప్పటికీ ప్రజల అభ్యర్థన మేరకు మే 7 వరకు ప్రభుత్వం పొడిగించింది. గడువు ముగిసిపోయే సమయానికి రామగుండం నగర పాలక సంస్థ 47.91 శాతం పన్ను వసూలు సాధించి, ఇతర మున్సిపల్ కార్పొరేషన్లతో పోలిస్తే ప్రథమ స్థానంలో, రాష్ట్రంలోని 151 పట్టణ స్థానిక సంస్థలలో నాలుగవ స్థానంలో నిలిచింది. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో 51,033 ఆస్తి పన్ను అస్సెస్మెంట్లు ఉండగా, మొత్తం పన్ను డిమాండ్ రూ.19.14 కోట్లు ఉంది. ఇందులో 13, 915 పన్ను అస్సెస్మెంట్ల నుండిరూ9.7 కోట్లు వసూలయింది. రామగుండం నగరపాలకసంస్థ ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న కలెక్టర్ కోయశ్రీ హర్ష,కమిషనర్‌గా వ్యవహరిస్తున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ఎప్పటికప్పుడు పన్ను వసూళ్ల పురోగతిని సమీక్షిస్తున్నారు. స్వల్ప వ్యవధిలోనే రామగుండం నగర పాలక సంస్థ ఈ ఘనత సాధించింది. పన్ను వసూళ్లలో రామగుండం నగర పాలక సంస్థ ముందంజలో ఉండడానికి కృషి చేసిన డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, ఆర్ఓ ఆంజనేయులు, ఆర్ఐలు శంకర్ రావు, ఖాజా, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లను రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి, కమిషనర్ అభినందించారు.

# పెద్దపల్లి వార్త

## బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పట్టణానికి చెందిన కన్నాల సురేష్ కుటుంబానికి బాల్యమిత్రుల 1992 ఎస్ ఎస్ సి బ్యాచ్ మిత్రులు మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయంగా పదివేల రూపాయలు అందజేశారు. బీజేపీ నాయకులు, సామాజికవేత్త ,కాంట్రాక్టర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 10 వేల ఐదు వందల రూపాయల నగదుతో పాటు 10 వేల విలువ గల బియ్యం, వంట సామగ్రి ని అందించారు. ఈ కార్యక్రమంలో ఐల సాంబమూర్తి, గజబీంకర్ శ్రీనివాస్,కామని వెంకట రమణ,విజయ్,సర్వర్ పాషా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రూ 10 కోట్ల పనులకు భూమి పూజ

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో సుమారు 10 కోట్ల రూపాయల అంఛనా వ్యయంతో చేపట్టిన పనులకు రామగుండం ఎమ్మెల్యేతో కలిసి శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ యు ఉమేష్ కుమార్ గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ మాట్లాడుతూ అకాడమిక్ బ్లాక్ నిర్మాణంతో పాటు ఎంబిఎ బ్లాక్, అప్రోచ్ రోడ్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఏర్పాటు చేసిన చేసిన డిజిటల్ క్లాస్ రూమ్‌ని వైస్ ఛాన్స్ లర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ ప్రొఫెసర్ జాస్తి రవికుమార్, ఓఎస్‌డి టు విసి డాక్టర్ హరికాంత్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సురేష్ కుమార్, శాతవాహన యూనివర్సిటి చీఫ్ వార్డెన్ డాక్టర్ మనోహర్, ఇంజనీర్ ప్రకాష్ రావు, సంతోష్ కుమార్, శ్రీకాంత్, యూనివర్సిటి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాకాంత్, అధ్యాపకులు డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్ రవి, డాక్టర్ ప్రసాద్, అజయ్ కుమార్, కళాశాల బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు

ఓదెల ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 58వ జన్మ దినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.పి రాజయ్య గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఓదెల మండలంలోని కొలనూరు గ్రామ ప్రధాన కూడలిలో కేకు కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నాను అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో పేషంట్లకు పండ్లు. బ్రెడ్లు అందజేసినారు ఈ సందర్భంగా రాజయ్య గౌడ్ మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆయురారోగ్యాలతో. అష్ట ఐశ్వర్యంతో ఉండి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని వేడుకుంటూ, అలాగే కొలనూర్ లోని హనుమాన్ గుడి లో ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణకు చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డే స్వామి. పల్లె నవీన్ దొడ్డే సదానందం. మహమ్మద్ అఫ్జల్. జిగురు రాజేందర్. జంగం సతీష్. కంది కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు

## సిఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి కన్వేయన్స్‌డెవర్లకు సిఎంపిఎఫ్ పాసు పుస్తకాలు ఇవ్వాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆర్జీ 1 కార్యదర్శి మెండే శ్రీనివాస్ గురువారం సింగరేణి ఆర్జీ 1 డివైజిఎంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కొన్ని కన్వేయన్స్ వాహనాల డ్రైవర్లకు గత మూడేళ్లుగా వేతనాల నుంచి సిఎంపిఎఫ్, పెన్షన్ డబ్బులను కట్ చేస్తున్నారని, కానీ వాటికి సంబంధించిన వివరాల పాస్ పుస్తకాలను నేటికి డ్రైవర్లకు ఇవ్వలేదని అన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకొని తక్షణం పాస్ పుస్తకాలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో నాయకులు బలుసు రవి, కన్వేయన్స్ డ్రైవర్లు పి.రవీందర్, ఎం.నరేష్, యు.తిరుపతి, డి.అంజయ్యా, యు.శేఖర్, పి.నాగరాజు, ఎ.సాగర్, ఎస్‌కె.జావిద్, సందీప్, రాకేష్, వికాస్, కె.మల్లేష్ తదితరులున్నారు.

# కార్మికుల హక్కుల రక్షణకై ఈనెల 20న టోకెన్ సమ్మె

### కేంద్ర ప్రభుత్వం సింగరేణి కి కొత్త గనులు కేటాయించాలి.

### నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

### కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

గోదావరిఖని , ప్రభాతవార్త:

సింగరేణి లో కొత్త గనుల తో పాటు సంస్థ పరిరక్షణ కోసం, నాలుగు లేబర్ కోడ్ల రద్దు కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20 న సింగరేణిలో జరగబోయే ఒక రోజు టోకెన్ సమ్మె చేపట్టినట్లు సింగరేణి జేయసీ నాయకులు తెలిపారు. ఈ సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కార్మికులకు సింగరేణి జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు పిలుపునిచ్చారు.గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో ఏఐటియుసి, ఐఎన్టీయుసి, సిఐటియు, టిబిజికెఎస్ సంఘాల నాయకులు కొరిమి రాజ్ కుమార్, దేవులపల్లి రాజేందర్, తుమ్మల రాజిరెడ్డి, మాదాసు రాంమూర్తి గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం లో బిజేపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి పరిశ్రమ యాజ మాన్యాలకు అనుకూలంగా ఉం టూ, ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమ లలో పని చేస్తున్న



సంఘటిత, అసంఘటిత కార్మికులకు తీవ్ర నష్టం చేసే విధానాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు చేపట్టిన టోకెన్ సమ్మె కు పిలుపు నిచ్చాయని వారు పేర్కొన్నారు.అందులో భాగంగా సింగరేణిలో ఈ టోకెన్ సమ్మె ను నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక హక్కుల సాధన కొరకు సమ్మె చేస్తున్నామన్నారు. సింగరేణి మనుగడ సాధించాలంటే కొత్త గనులు రావాలని అందుకు ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటారని, ఈ సమ్మె విజయవంతం చేసికేంద్రం లోని బిజేపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని వారు పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఎల్ ప్రకాష్, మడ్డి ఎల్లా గౌడ్, కవ్వంపల్లి స్వామి, జీగురు రవిందర్, ఎం.ఎ. గౌస్, బి అన్నారావు, సయ్యద్ సోహేల్, సిఐటియు నాయకులు మెండె శ్రీనివాస్, నరహరి, సారయ్యా, టిబిజికేఎస్ నాయకులు వడ్డెపెల్లి శంకర్, పి శ్రీనివాస్ తో పాటు ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భరోసా ఆధ్వర్యంలో వృద్ధులకు చేతి కర్రల అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం పట్టణంలో నిస్సహాయ వృద్ధులకు భరోసా ఫౌండేషన్ ఆర్గనైజర్ నసీమ జన్మదినం సందర్భంగా గురువారం 60 ఏళ్ళు పైబడిన వృద్ధులకు ఇంకొకరి తోడు అవసరం లేకుండా వారి సౌకర్యం కొరకు నడవడానికి చేతి కర్రలను అందజేశారు. చేతి కర్రలను వృద్ధులకు అందజేయడం, వృద్ధుల మధ్య జన్మదినాన్ని జరుపుకున్నంత సంతోషంగా ఉందని, లబ్ధిదారులు కళ్ళల్లో ఉన్న ఆనందమే నాకు ఆశీర్వాదం అవుతుందని రాబోయే రోజుల్లో కూడా మరింతసహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లికొండ రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు

చొప్పదండి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు నిజనపురం చందు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్,రామడుగు మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగల రాజేందర్,మాజీ ఎంపీపీ ఒళ్ళల కృష్ణహరి,ముద్దాసని రంగన్న, గుర్రం రమేష్ గౌడ్,కడారి శంకర్,మావూరపు రాములు, మునిగల చందు,నెరుమాట్ల మల్లేశం, గుంటి స్వరూప,కొట్టే చంద్రయ్య,ఇర్ల స్వామి, పెరుమండ్ల రవీందర్, బాలకృష్ణ,సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్,పెద్ది రాజేందర్, కొలపురి శ్రీకాంత్, పలూరి ప్రసాద్, జహంగీర్, పిట్టల వెంకటేష్, నూనెచందు,నూనెశేఖర్, గడమళ్ళ గంగారం, సోమిడి శ్రీనివాస్,మేడి శంభయ్య, గంగరాజు ,ఎలుగు రాజేందర్, మహమ్మద్ రజాక్, రమేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



## మల్యాల లో ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త:



రాష్ట్ర బీసీసంక్షేమ,రవాణాశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు మల్యాల మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు.స్థానిక సోనియాగాంధీ గుడి వద్ద మంత్రి కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద రెడ్డి,బత్తిని శ్రీనివాస్‌గౌడ్,నేరెళ్ల సతీష్‌రెడ్డి,శనిగరపు తిరుపతి,కటకం వినయ్ కుమార్,నాగుల పేట సంజీవ్ కుమార్ , శ్రీ కోటి శ్రీకాంత్, కంచర్ల లక్ష్మణా చారి,వెలమ లక్ష్మరెడ్డి,హరినాథ్,ఇమామ్,నరసింహారెడ్డి, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

### కొండగట్టులో ప్రత్యేక పూజలు



కాగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన సందర్భంగా మల్యాల మండలం గీతా కార్మిక సంఘం అధ్యక్షులు మంద నాంపల్లి గౌడ్ ఆధ్వర్యంలో ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి సన్నిధిలో శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, కార్యక్రమం లో ధరూర్ మాజీ సర్పంచ్ శీలం మల్లేశం , కాంగ్రెస్ నాయకులు దారం రాజు, రఘు, బొమ్మ గోని సురేష్ గౌడ్ ,కరబూజ సురేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలను పాకిస్తాన్ కు వెంటనే పంపించాలి

**బిజెపి మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్**

చొప్పదండి, ప్రభాతవార్త:



పాకిస్తాన్ మూలాలు కలిగిన ముస్లింలను వెంటనే పాకిస్థాన్ కు పంపించాలని చొప్పదండి రూరల్ మండల శాఖ బిజెపి అధ్యక్షులు మొగిలి మహేష్ అన్నారు. ఈ మేరకు మండల శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్ పి నవీన్ కుమార్ కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలను తక్షణమే పాకిస్తాన్ పంపించాలని డిమాండ్ చేశారు.వారికి సహకరిస్తున్న ముస్లింలు కూడా పాకిస్తాన్ కు వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లాకౌన్సిల్‌మెంబర్ గొల్ల గట్టయ్య,సీనియర్ నాయకులు విలాసాగరం అంజయ్య ,కళ్లెం జగన్మోహన్ రెడ్డి, వెంకటస్వామి , పెద్ది వీరేశం, దుశాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కుక్కల అంజయ్య, జక్కుల అంజయ్య, గుండె వెంకటేష్, ఎడ్ల సురేష్, ముద్దం చందు, బద్దెనపల్లి రాజేందర్, చాతర్ల శ్రీనివాస్, అమ్మనగంటి, మహేష్ కార్తీక్, మండల సంతోష్,పెరుమల్లశ్రీనివాస్,కొమురయ్య,ఆనందం,చుక్కశ్రీకాంత్,తిరుపతి,రాజు, కుక్కల బాబు,తదితరులు పాల్గొన్నారు.

## కొట్టే చంద్రయ్యకు ఘన సన్మానం

చొప్పదండి, ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టే



చంద్రయ్యకుఘనసన్మానం చేశారు.ఈ మేరకు మున్నూరు కాపు చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షునిగా కొట్ట చంద్రయ్య ఎన్నిక కావడంతో పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ,పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్యగౌడ్,జిల్లా నాయకులు కడారి శంకర్,గుర్రం రమేష్ గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా నిలవడం అభినందనీయం

**మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్**

చొప్పదండి, ప్రభాతవార్త:



నిరుపేదలకు యువకులు అండగా నిలవడం అభినందనీయమని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు . ఈ మేరకు కొడిమ్యాల మండల కేంద్రంలోని కల్లపల్లి చంద్రయ్య ఇటీవల కాలంలో మృతి చెందాడు. ఆయన కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని గ్రామానికి చెందిన పలువురు యువకులు ముందుకు వచ్చి ఆర్థిక చేయూతను అందించారు. ఆ యువకులను ఆయన ప్రత్యేకంగా అభినందించి 20వేల రూపాయలను పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ బాండ్ పేపరును ఆ కుటుంబ సభ్యులకు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి ,అజయ్ ,శంకర్, సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

చొప్పదండి, ప్రభాతవార్త:



చొప్పదండి మండల మున్నూరుకాపు నూతన కార్యవర్గము ను గురువారం ఎన్నుకున్నారు.పట్టణంలోని వరలక్ష్మి ఫంక్షన్‌హాల్ లో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆదేశాల మేరకు చొప్పదండి నియోజకవర్గం కాపు సంఘం ఇన్చార్జులు మడ్లపల్లి శ్రీనివాస్ ,పుల్కం గంగయ్య, కోలా ప్రభాకర్, తోట కృష్ణ, గాండ్ల లక్ష్మణుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో మండల అధ్యక్షునిగా మల్యాల మహేందర్ , ఉపాధ్యక్షుని గా మునిగాల తిరుపతి, కొత్త హనుమాన్లు ,ప్రధాన కార్యదర్శిగా అమిరిశెట్టి వెంకటేష్ ,సంయుక్తకార్యదర్శి గా పబ్బ శ్రీనివాస్,పేరుక శ్రీనివాస్ కోశాధికారిగా చుప్ప శ్రీనివాస్ , కార్యవర్గ సభ్యులుగా ఉప్పు కరుణాకర్ ,కటకం లక్ష్మయ్య ,గాండ్ల విజయ్, జిల్లాల విజయ్, బచ్చు నర్సయ్యలను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జక్కన్న అంజయ్య తోట కోటేష్ , కొట్టే అశోక్, మునిగాల రాజేందర్ ,మంగళవారం మల్లారెడ్డి ,పలుగ్రామాల మున్నూరు కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## గురం రాజేందర్ రెడ్డి కి ఘన సన్మానం

చొప్పదండి, ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులువ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ చొప్పదండి డివిజన్ లోని చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాల చైర్మన్ గా గుర్రం రాజేందర్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యం లో ఆయనను గురువారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోవు రోజుల్లో మూడు మండలాల రైతులకు అధికారులతో కలిసి వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అధిక దిగుబడులు పొందే విషయంలో అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి పెరుమాండ్ల గంగయ్యగౌడ్, ముద్దం తిరుపతి, మునిగాల సుధాకర్ గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, కడారి శంకర్, చుప్ప శ్రీనివాస్, పెరుమాండ్ల రవీందర్, గడమల్ల గంగారాం, గుంటి స్వరూప, కోలపురి శ్రీకాంత్, తోడేటి డేవిడ్, నూనె చందు, పాలూరి ప్రసాద్, మారం శ్రీనివాస్, కొత్తూరు అజయ్, మామిడి శ్రవణ్, సోమిడి శ్రీనివాస్, పెరుక శ్రీనివాస్, రజాక్, నూనె శేఖర్, గన్ను సంతోష్ రెడ్డి, అజయ్ వర్మ, మస్తాన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంత్రి ప్నొన్న బర్త్ డే

మల్యాల, ప్రభాతవార్త :

రాష్ట్ర బీసీ సంక్షేమ , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను గురువారం మల్యాలలోని గీత కార్మిక సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎల్లమ్మ గుడి ఆవరణలో కేకు కత్తిరించి సంబరాలు నిర్వహించారు, కార్యక్రమంలో మల్యాల గీత కార్మిక సంఘం అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు బావు సంతోష్, కోశాధికారి యాగండ్ల రాజా గౌడ్, సంఘ నాయకులు జానం దేవయ్య, బక్కుల ఎల్లయ్య ,పొన్నం పరశురాములు, పులి రవి, శ్రీనివాస్ ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు



# ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

**-అనారోగ్య బాధితులను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయం**

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

చందుర్తి మే 8 ప్రభాతవార్త: ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సాయం అందిస్తూ మెరుగైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన శ్రీరాముల పెద్ద నారాయణ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుని అనారోగ్యంతో మృతిచెందగా వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన రూపాయలు మూడు లక్షల చెక్కును అతని భార్య శ్రీరాముల సత్తమ్మకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు, ఈ ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కోట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందన్నారు,పేదలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు..గత ప్రభుత్వంలో అసలు



ఎల్వోసి అంటేనే తెలియదని ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు ఉపయోగపడేల అనేక మందికి ఎల్ఓసి లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి శేఖర్, ఇందారి రాజిరెడ్డి,తర్రె గణేష్, ఆలూరి రవీందర్రావు, తర్రె వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

చందుర్తి మే 8 ప్రభాత వార్త:



రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను సచివాలయం లో చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం కలిసి మంత్రి పొన్నం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, కాంగ్రెస్ నాయకులు ధర్మపురి శ్రీనివాస్ ,ఇందూరి మధు,దూది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు మంత్రిని కలిసి శాలువాతో సన్మానించారు, మంత్రికి వేములవాడ రాజన్న ప్రసాదాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో ఎడమల ఆదిత్య రెడ్డి,మద్దురి శ్రీనివాస్ రెడ్డి,గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## పలు సమస్యలపై జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన బార్ కార్యవర్గం

**సానుకూలంగా స్పందించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

వేములవాడ టౌన్ ప్రభాతవార్త: వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యవర్గం గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ కోర్టులో మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటు, ఫస్ట్ అడిషనల్ కోర్టు, కోనరావుపేట మండలాన్ని వేములవాడ కోర్టుకు బదిలీ చేయుట, కోర్టు బిల్డింగ్ పై అంతస్తు నిర్మాణం, తదితర అంశాలపై వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిని మాధవి, జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ కార్యదర్శి రాధికా జశ్వాల్ గారిని మర్యాదాపూర్వకంగా కలిసి శాలువా కప్పి, రాజన్న లడ్డు ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, లైబ్రరీ



సెక్రెటరీ పంపరి శంకరయ్య, కనికరపు శ్రీనివాస్, గుడిపల్లి మహేష్, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, తమ్మిరి అన్నపూర్ణ పాల్గొన్నారు.

## ఘనంగా నవరత్నాల దుర్గ మాత బోనాలు

**పాల్గొన్న ప్రభుత్వ విప్**

చందుర్తి మే 8 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీ నవరత్నాల దుర్గామాత బోనాల పండుగ గురువారం రాత్రి వైభవంగా జరిగింది, ఈ సందర్భంగా దుర్గామాతకు గ్రామస్తులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు, డప్పు చప్పుళ్ళు, బైండ్ల వారి నృత్యాలతో గ్రామం మారుమోగింది, బోనాల వేడుకలకు గ్రామస్తుల కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజల తరలివచ్చారు, ఈ సందర్భంగా దుర్గామాతను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం నాయకులు గోట్టే ప్రభాకర్, నేతికుంట జలపతి, వేణుగోపాల్ రెడ్డి, పులి సత్యం గౌడ్, మోతె రాములు,మర్రి కృష్ణ, పొంచెట్టి తిరుపతి తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్మెడ

రుద్రంగి ప్రభాత వార్త: రుద్రంగి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు చెప్యాల గణేష్ వివాహం ఇటీవల జరుగగా నూతవధువరులను నాయకులతో కలిసి బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు గురువారం ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, నాయకులు చెప్యాల సంజీవ్, జమీల బేగం, మల్లయ్యలతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్మెడ లక్ష్మీనరసింహారావు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు చెప్యాల గణేష్ వివాహం ఇటీవల జరుగగా నూతవధువరులను నాయకులతో కలిసి బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు గురువారం ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, నాయకులు చెప్యాల సంజీవ్, జమీల బేగం, మల్లయ్యలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై జిల్లా ప్రధానన్యాయమూర్తికి వినతి

వేములవాడ, ప్రభాతవార్త.



జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజను వేములవాడ బార్ అసోసియేషన్ కార్యవర్గం గురువారం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. వేములవాడ కోర్టులో మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటు చేయాలని, ఫస్ట్ అడిషనల్ కోర్టు, కొనరావుపేట మండలాన్ని వేములవాడ కోర్టుకు బదిలీ చేయుట, కోర్టు బిల్డింగ్‌పై అంతస్తు నిర్మాణం తదితర అంశాలపై వినతి సమర్పించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టి చీఫ్ అడ్మినిస్ట్రేటీవ్ అధికారిని మాధవి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జశ్వాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, రాజన్న లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండ రవి, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, లైబ్రరీ సెక్రటరీ పంపరి శంకరయ్య, కనికరపు శ్రీనివాస్, గుడిపల్లి మహేష్, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, తమ్మిరి అన్నపూర్ణ తదితరులున్నారు.

## పెద్దమ్మ తల్లి బోనాల పండుగలో చల్మెడ

చందుర్తి మే 8 ప్రభాతవార్త:



చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, నాయకులు ఏనుగుల శ్రీనివాస్,లక్ష్మణ్ రావు, పేగ్గర్ల రమేష్ రావు, పర్శరాములు,జలంధర్, దుమ్ము ఆనంద్, బత్తుల కమలాకర్, రవి గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదలకు భోజనం ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ

వేములవాడ, ప్రభాతవార్త.

రాష్ట్ర రోడ్లు, రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా వేములవాడలోని పేదలకు భోజనం ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్‌ను వేములవాడ గోపా అధ్యక్షుడు దూలం సంపత్ గౌడ్ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేములవాడ రాజన్న ఆశీస్సులు మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఎల్లవేళలా ఉండాలని వేడుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోపా నాయకులు తదితరులున్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్ ప్రారంభం

నర్సంపేట, మే 8, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట (అటానమస్)లో తెలంగాణ ఉన్నత విద్య మండలి ద్వారా డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు కల్పించే దోస్త్(డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ) జిల్లా స్థాయి హెల్ప్‌లైన్ సెంటర్‌ను గురువారం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తెలిపారు. దోస్త్ నమోదు ప్రక్రియలో విద్యార్థులకు ఏమైనా సాంకేతిక ఇబ్బందులు కలిగితే ప్రవేశాలకు వచ్చి సహాయ కేంద్రంలో పరిష్కారం పొందగలరని, కళాశాల సహాయక కేంద్రంలో పరిష్కారం పొందగలరని, కళాశాల సహాయక కేంద్రంలో విద్యార్థులకు దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉచితంగా చేయబడుతుందని, డిగ్రీ కళాశాలలో సీట్ల భర్తీ




కొరకు మే 3వ తేదీ నుండి రిజిస్ట్రేషన్ ప్రారంభం అయ్యాయని, ప్రవేశాల ప్రక్రియ మూడు విడతలో జరుగుతుందని జూన్ 30వ తేదీ నుండి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం అవుతాయని తెలిపారు. విద్యార్థుల ఆధార్ కార్డు నెంబర్ వారి మొబైల్ నెంబర్‌కు అనుసంధానం అయి ఉండాలని దోస్త్ రిజిస్ట్రేషన్ కొరకు పదవ తరగతి మెమో ఇంటర్ రెండవ సంవత్సరం హాల్ టికెట్ నెంబర్, కుల ధృవీకరణ పత్రం ఆదాయ ధృవీకరణ పత్రం, 3వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజు ఫోటో తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోస్త్ సమన్వయ కర్త డా.పూర్ణచందర్‌తో పాటు వైస్ ప్రిన్సిపాల్ డా.బైరి సత్యనారాయణ, అకాడమీ కోఆర్డినేటర్ డా.కందాల సత్యనారాయణ, అడ్మిషన్ ఇంచార్జి డా.యం.సోమయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్, ఎస్.కమలాకర్, రహీముద్దీన్, డా.రాంబాబు, డా.భద్రు, డా.రాజీరు పాల్గొన్నారు.

# మల్యాల లోభారత సైనికులకు మద్దతుగా ర్యాలీ

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండల కేంద్రంలో భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ భారత సైనికులకు మద్దతుగా గురువారం సాయంత్రం మండల కాంగ్రెస్ ,యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ఉగ్రవాదులు పహల్గం భారతీయ పర్యాటకులను చంపడం చాలా దారుణమని ఉగ్రవాదం ఎక్కడ ఉన్న నశించాలని నినాదాలు చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంగనంద రెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగరపు తిరుపతి, కంచర్ల లక్ష్మణ చారి ,సంత ప్రకాష్ రెడ్డి , రామాంజనేయులు, వెంకటేష్ ,వినయ్ ,నాగులపేట సంజీవ్, కొండబత్తిని అనిల్, సల్మాన్ ఖాన్, మిలిటరీ శీను, శంషుద్దీన్ ,నరసింహా రెడ్డి, హరినాథ్ ,మరాఠీ బుచ్చిరెడ్డి, ప్రతాప్ కిషన్ రెడ్డి శ్రీనివాస్ శంకర్ గౌడ్ చైతన్య ,రామగిరి మురళి, దిలీప్ ,మహేష్, అశోక్ ,బండి రవి, మారుతి ,రాజు, పాల్గొన్నారు

# ఉత్తరాషాడ నక్షత్రంలో అయ్యఅభిషేకాలు

నర్సంపేట, మే 5, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయం ప్రాంగణంలో సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్త ఆధ్వర్యంలో ఉత్తరాషాడ నక్షత్రం పురస్కరించుకొని అయ్యప్పకి ఘనంగా అభిషేకం, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ తొలిసారిగా 2025 సంవత్సరంలో ఐదవ మాసం ఉత్తరాషాడ నక్షత్రం అయ్యప్ప జన్మ నక్షత్రంగా భావించుకొని భక్తులు కుటుంబ సమేతంగా 11వేల రూపాయల ఖర్చుతో అభిషేకంలో పాల్గొనడం చాలా ఆనందకరంగా భావిస్తూ దాత తమ గోత్రనామాలచే అర్చనలో భాగంగా ఆలయం నుండి నూతన వస్త్రాలు స్వీకరించి పంచలోహ విగ్రహాన్ని శిరస్సు పై ధరించి భక్తులు కరచాల ధ్వనుల శరణు ఘోష నాట్యంతో స్వామిని అదిష్టానం చేయగా పంచామృతం వివిధ రకాల పండ్లు చక్కెర ఆవుపాలు, తేనె బెల్లలతో అభిషేకం చేస్తూ నూతన వస్త్రంతో పుష్పాలు అలంకరణ చేయగా 18 జ్యోతులతో స్వామివారికి నైవేద్యం స్వీకరింప చేయగా భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. పబ్బా శ్రీనివాస్ సృజన, శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా, సైఫా సురేష్, చింతల కమలాకర్‌రెడ్డి, దొడ్డ రవీందర్‌గుప్తా, సైఫా సురేష్, చింతల కమలాకర్‌రెడ్డి, దొడ్డ రవీందర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, గుప్తా బండారుపల్లి చెంచారావు, చెకిలం కృష్ణమూర్తి, పాలకుర్తి శ్రీనివాస్, దొడ్డ వేణు, మనోహర్, మల్యాల రాజు, ప్రవీణ్, స్వాతిక్, కార్తికేయ లక్ష్మీనారాయణ, సాంబలక్ష్మి ప్రతాపని శ్రీకాంత్, జిజుల సాగర్, భూపతి లక్ష్మీనారాయణ, భూపతి రాజశేఖర్ శింగిరికొండ వేణుగోపాల్ పాల్గొన్నారు.



# ఆయిల్ పంపు సాగుపై అవగాహన

నల్లబెల్లి, మే 8, ప్రభాతవార్త



ఆయిల్ పంపు తోట సాగు మెలకువలపై రైతులకు అవగాహన కల్పించినట్లు ఉద్యానవన శాఖ అధికారి అల్లకొండ జ్యోతి పేర్కొన్నారు. మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో స్థానిక రైతు కులగాని రామారావు ఆయిల్ పంపుతోటను వివిధ గ్రామాల రైతులతో సందర్శించడం జరిగిందని ఆమె తెలిపారు. ఆయిల్ పంపు తోటలో సాగులో తీసుకోవాలసిన జాగ్రత్తలు అంతర్ పంటగా జనుము నాటడం వలన కలిగే లాభాలు ఎరువుల యాజమాన్యం నీటి యాజమాన్యం గెలల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు గురించి ఆమె రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బిందు సేద్యం విధానం ద్వారా చెట్లు అమర్చడం నీటిని పెట్టే విధానం గురించి రైతుల సమస్యలను తీసుకొని పరిష్కరించే మార్గాలను సూచించారు. త్వరలో ఆయిల్‌పంప్ పంటకు సంబంధించిన గేలలు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఆయిల్ పంపు సాగులో అధిక దిగుబడులు వస్తాయని పని తక్కువ ఆర్థిక ఫలితం ఎక్కువ ఉంటుందని ఆమె రైతులకు గుర్తు చేశారు. ఫీల్డ్ అధికారికి వి.కరుణాకర్ బిందు సేద్యం, ప్రతినిధి చిరంజీవి, రైతులు వీరారెడ్డి, లింగారెడ్డి, ముత్తిరెడ్డి, ప్రభాకర్, పెంతల వీరారెడ్డి, గోపు రాజన్న, విజయరెడ్డి, శంకరయ్య, కొనుకటి సాంబయ్య, వీర గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంత్రి పొన్నం బర్త్ డే వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త:




రాష్ట్ర బీసీ సంక్షేమ , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను గురువారం మల్యాలలోని గీత కార్మిక సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎల్లమ్మ గుడి ఆవరణలో కేకు కత్తిరించి సంబరాలు నిర్వహించారు, కార్యక్రమంలో మల్యాల గీత కార్మిక సంఘం అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు బావు సంతోష్, కోశాధికారి యాగండ్ల రాజా గౌడ్, సంఘ నాయకులు జానం దేవయ్య, బక్కుల ఎల్లయ్య ,పొన్నం పరశురాములు, పులి రవి, శ్రీనివాస్ ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# ఆపరేషన్ సిందూర్‌పై పా.సూరేపల్లి సుజాత పోస్టు దుర్మార్గం

-బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమదేవి

నర్సంపేట, మే 5, ప్రభాతవార్త

ఆపరేషన్ సిందూర్‌పై సోషల్ మీడియాలో ప్రొఫేసర్ సూరెపల్లి సుజాత చేసిన పోస్టు దుర్మార్గం అని సుజాత తీరును బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమదేవి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుజాతలాంటి కొంత మంది అర్బన్ నక్సల్ దేశ సమగ్రతకు భంగం కలిగించేలా మాట్లాడుతున్నారని వీరి మాటలు దేశ సమగ్రతను దెబ్బతీసేలా ఉన్నాయని, 26మంది మహిళల సిందూరాన్ని తుడిచేసి నాడు ఇలాంటి అర్బన్ నక్సల్స్ ఎందుకు స్పందించలేదన్నారు. ముఖ్యమంత్రి సహా రాష్ట్ర ప్రభుత్వం కూడా సైనిక చర్యలకు సంఘీభావం



తెలిపింది. కానీ రాష్ట్ర విద్యా కమిషన్ సుభ్యురాలిగా ఉంటూ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తారా అన్ని ప్రశ్నించారు. సీఎం నియమించిన వ్యక్తే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమన్నారు. సీఎం వెంటనే ఆమెపై చర్యలు తీసుకోవాల్సిందే అని సూరెపల్లి సుజాతపై చర్యలు తీసుకోకుంటే తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఒక మహిళగా ఉండి మహిళల చేత నిర్వహించబడిన ఆపరేషన్ సిందూర్‌ను ఎగతాళి చేయడం దుర్మార్గమన్నారు. దేశ సమగ్రతకు భంగం కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించినా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గద్దం ఆంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్‌సింగ్, కూనమల్ల పృథ్వీరాజ్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ పొదిల్లా రామచందర్, గంగిడి మహేందర్‌రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రం సరిత, బిజెవైఎం జిలాన ఉపాధ్యక్షుడు కొంకీస విజ్ఞేష్‌గౌడ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు వినయ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

నెక్కొండ, మే 8, ప్రభాతవార్త

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష విధించినట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ తెలిపారు. తన సిబ్బందితో తనిఖీలు చేస్తుండగా నెక్కొండ బ్రిడ్జి సమీపంలో పరిమ్ రంజిత్ అనే వ్యక్తి యొక్క అధిక మోతాదులో మద్యం సేవించి వాహనాన్ని నడుపుతున్నట్లు తనిఖీలో తేలిందన్నారు. ఇట్టి వ్యక్తిని నర్సంపేట స్పెషల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ ముందు సీడీపీ పీసీ టి.రమేష్ రమేష్ హాజరు పరచగా అతనికి మూడు రోజుల సాధారణ జైలు శిక్షతో పాటు 1000 రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడుపకూడదని తప్పని సరిగా అయిన వాహన పత్రాలు కలిగి ఉండి హెల్మెట్ ధరించాలని తెలిపారు.

# బిజెపి మండల అధ్యక్షులుగా రాజు

భూపాలపల్లి రూరల్, మే08, ప్రభాతవార్త

భూపాలపల్లి రూరల్ బిజెపి మండల పార్టీ అధ్యక్షుడిగా పంబపూర్ గ్రామానికి చెందిన పులిగుజ రాజు ను ఎన్నిక చేయడం జరిగింది. గురువారం భూపాలపల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు భూపాలపల్లి రూరల్ మండలం పంబపూర్ కి చెందిన పులిగుజ్జ రాజును బిజెపి భూపాలపల్లి రూరల్ అధ్యక్షుడుగా నియమించడం జరిగింది.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

**- ప్రభుత్వ విప్ అడ్లూరి**

గొల్లపల్లి, ప్రభాతవార్త:

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో నైనాల గుట్ట వద్ద 17 కోట్లతో నిర్మించనున్న తెలంగాణ సోషల్ వెల్ఫర్ గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి ప్రభుత్వ విప్ అడ్లూరి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పనులని త్వరగా ప్రారంభించి తొందరగా భవన నిర్మాణం పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు వసతుల కల్పనలో ఎక్కడ లోపాలు లేకుండా చూడాలన్నారు. గొల్లపల్లి మండలానికి చెందిన గురుకుల పాఠశాల ధర్మపురి మండలం మగ్గిడి లో నిర్వహిస్తుండగా అట్టి పాఠశాలను తొందరగా గొల్లపల్లి కి తరలించేల చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు. కొద్దిరోజుల క్రితం గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందిన యువకులు గ్రామంలోని 735 సర్వే నెంబరు లో ఉన్న ప్రభుత్వ భూమిని క్రీడా మైదానం (మినీ స్టేడియం)కి కేటాయించాలని విన్నవించగా స్పందించిన ప్రభుత్వ విప్ గురువారం ఆర్డిఓ పులి మధుసూదన్, తహసిల్దార్ వరందన్ లతో కలిసి అట్టి భూమిని పరిశీలించారు.



ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించి క్రీడా మైదానానికి కేటాయించాలని సంబంధిత అధికారులను ప్రభుత్వ విప్ ఆదేశించారు. ఆర్ఐ అనూష, సర్వేయర్ ఉమారాణి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గోనె రమేష్ ,సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, ఏ ఎం సి చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ప్రభుత్వ విప్

గొల్లపల్లి, ప్రభాతవార్త:




ఇటీవల వెలువడిన 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో గొల్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు మండలంలోనె అత్యధిక మార్కులు సాధించిన సందర్భంగా ప్రభుత్వవిప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ విద్యార్థుల ను అభినందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. లక్ష్యంతో ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తుకు బాట వేయాలని సూచించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుంకరి రవి, పాఠశాల సిబ్బంది, తహసిల్దార్ వరందన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి ఆర్టీసీ సేవలు.

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి, ప్రభాతవార్త:



ప్రతి గ్రామానికి ఆర్టీసీ సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం రామ్ భద్రుని పల్లి గ్రామంలో కరీంనగర్ రామభద్రుని పల్లి బస్సు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బస్సు సర్వీస్ ఉండేదని, కొన్నేళ్ల క్రితం రద్దు చేశారన్నారు. ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు బస్సు సర్వీసు ను ప్రారంభించామన్నారు. రామ్భద్రుని పల్లి గ్రామంలో నూతనంగా రేషన్ డీలర్ షాపును, బో రుబావి మోటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డిపో మేనేజర్ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, నాయకులు సంధి మల్లారెడ్డి, చాట్ల విజయభాస్కర్, పూసల తిరుపతి, కడారి తిరుపతి , కొండం మధుసూదన్ రెడ్డి, అమీర్ శెట్టి లక్ష్మీనారాయణ, దీకొండ మహేందర్, చెట్ల కిషన్ లింగంపల్లి మహేష్ ,రంగు మహేందర్, రాచకొండ రాజశేఖర్, మంద శ్రీనివాస్, మిట్టపల్లి రాజేందర్ రెడ్డి, లింగంపల్లి నరేందర్, ఎడ్ల శ్యామ్ సుందర్ రెడ్డి, జీల రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు

ఎలిగేడు, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులు మంగళవారం ఎలిగేడు మండలం నర్సాపూర్ లాలపల్లి గ్రామాల్లో నిర్వహించినట్లు తహసిల్దార్లు బసీరుద్దీన్ ,యాకయ్యలు తెలిపారు. నర్సాపూర్ లో 78 దరఖాస్తులు లాల పల్లెలో 108 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు ఎక్కువగా సాధాబాయినామా దరఖాస్తులు అసైన్మెంట్ ల్యాండ్ సమస్యలు వచ్చాయన్నారు.

## వైభవంగా నాగమయ్య దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి క్షేత్రంలోని నాగమయ్య దేవాలయంలో గురువారం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం వేళలో కొరిడె చంద్రశేఖర్‌శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు ఆలయం లో వాస్తు నవగ్రహ పూజలు నిర్వహించిన అనంతరం హోమం, పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నాగమయ్య విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. చివరగా జ్యోతిష్య పండితులు కొరెడె రఘునాథ్ శర్మ ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంఘ భవనంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వవిప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వేద పండితులు కాసర్ల వంశీకృష్ణ, సంగనభట్ల దిలీప్ శర్మ ,పాలెపు చంద్రమోళి శర్మ ,పాలెపు శివప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కీడాకారులకు చేయూత

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త:

మండలంలోని వెన్నంపల్లి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ హై స్కూల్



విద్యార్థులు కరాటే కిక్ బాక్సింగ్ కు ఎంపికైన వెల్తూరి నిహారిక ఈర్ల శ్రీనితలకు మాజీ జెడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి ఆర్థిక చేయూతను గురువారం అందించారు. ఈనెల 23, 24 ,25 తేదీల్లో గోవాలో జరిగే అంతర్జాతీయ కరాటే కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ పోటీల్లో పాల్గొనేందుకు వీరికి జెడ్పిటిసి ఆర్థిక సహాయం అందించడం పట్ల గ్రామస్తులు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కరుణాకర్ రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడా రంగంలో సైతం బంగారు భవిష్యత్

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:




క్రీడారంగంలో సైతం బంగారు భవిష్యత్ ఉంటుందని ఆ దిశగా నెపుణ్యం గల క్రీడాకారులు ముందుకు సాగాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్ 14,19,20 టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రభుత్వ పరంగా అన్ని సహాయ, సహకారాలు అందిస్తామని, క్రీడల్లో రాణించి మంచి భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం క్రీడాకారులతో కలిసి ఎమ్మెల్యే క్రికెట్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలోఈర్ల స్వరూప, మాజీ కౌన్సెలర్లు, కార్యకర్తలు, క్రీడాకారులున్నారు.




## వైభవంగా నృసింహుడికి చందనోత్సవం

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం లో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి కి చందనోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు, వేద పండితులు స్వామివారికి రుద్రాభిషేకం, సప్త హారతులు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ యోగ, ఉగ్ర నరసింహస్వామి వార్లను చందనంతో అలంకరించి చందనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, ఏఎంసీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగించుకోవాలి.

జిల్లా విద్యాధికారి రాము

ధర్మపురి, ప్రభాతవార్త:



వేసవి సెలవుల్లో వృధాగా గడపకుండా వేసవి క్యాంపుల ను విద్యార్థిని విద్యార్థులు సద్వియోగించుకోవాలని జిల్లా విద్యాధికారి కె.రాము అన్నారు. విద్యార్థిని విద్యార్థుల కోసం సచోధన్, యంగ్ ఇండియా ఆధ్వర్యంలో ధర్మపురి లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి క్యాంపులను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఫీజు చెల్లించకుండా ఉచితంగా నిర్వహిస్తున్న ఇట్టి క్యాంపులు విద్యార్థులకు చాలా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అభ్యాసన సామర్థ్యాలు పెంపొందేలా ఉపయోగపడడమే కాకుండా యోగ సాధన, కంప్యూటర్ పట్ల పరిజ్ఞానం, చిత్రలేఖనం, క్రీడా నైపుణ్యాలు పెంపొందుటకు ఉపయోగపడతాయని సూచించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఉపాధ్యాయులు రావులపల్లి శ్రీనివాస్, సంజీవ్, కో ఆర్డినేటర్లు ఉన్నారు.

## గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని మల్లన్నపేట, శంకర్రావుపేట గ్రామాలలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేశారు. టీకాల కార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బోనగిరి నరేష్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన డైరీ ఫారం నిర్వహిస్తున్న రైతులకు వేసవిలో పశువులకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అధిక పాల దిగుబడి కి పాటించాల్సిన మెలకువలు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ రవీందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్ రాజశ్రీ, సిబ్బంది నరసయ్య, రవీందర్, శ్రీకాంత్, నిశాంత్, రమేష్ పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ అభివృద్ధి డిపిఆర్ ప్రాజెక్ట్ వివరాలపై గోప్యం ఎందుకు?

**- ఆలయం మూసేసి అభివృద్ధి చేస్తామనడం సరైంది కాదు**

**- అభివృద్ధి వ్యక్తిగత అభిప్రాయాలతో కాదు...**

**ఆగమ శాస్త్రం ప్రకారం ప్లాన్ చేయాలి**

**- బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినరసింహ రావు**

వేములవాడ, ప్రభాతవార్త.




వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి డిపిఆర్ ప్రాజెక్ట్ వివరాలపై గోప్యం ఎందుకని బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినరసింహ రావు ప్రశ్నించారు. గురువారం వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజన్న ఆలయంలో ఎంతో ప్రసిద్ధి చెందిందని, ఎంతో విశిష్టత కలిగిన ఈ ఆలయ పునర్నిర్మాణం 1979లో జరిగిందని, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇప్పుడు ఆలయాన్ని మూసివేసి అభివృద్ధి చేస్తా మంటే భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని అన్నారు. ఇది ఏమి వారి పర్సనల్ ప్రాపర్టీ కాదని, ఎంతో ప్రసిద్ధి గాంచిన ఓ దేవాలయమని, దైవ సేవలో వ్యక్తిగత అభిప్రాయాల కన్న ఆగమ శాస్త్రం వారి సలహాలతో ప్లాన్ చేయాలని సూచి స్తున్నామని తెలిపారు. గతంలో మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు 33 ఎకరాల స్థలం సేకరించి ఈ ప్రాంతంలో అభివృద్ధి చేయాలని సిఎం కెసిఆర్ నాయకత్వంలో మీటింగ్ ఏర్పాటు చేసి అభిప్రాయాలు తీసుకొని, అన్ని వర్గాల ప్రజలతో చర్చలు జరిపిన తర్వాతనే అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఆలయ విస్తరణ సీక్రెట్‌గా పెట్టాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఇంట్లో పెళ్లి చేయాలంటేనే అబ్బాయి, అమ్మాయిల అభిప్రాయం తీసుకుంటారని, అలాంటిది ఎవరికీ తెలియకుండా, కనీసం రాజన్న ఆలయ ఉద్యోగులు, బ్రహ్మణులను కూడా పరిగణలోకి తీసుకోకుండా అభివృద్ధి నివేదికల కోసం జూన్ 15న ఆలయాన్ని మూసివేస్తామని ప్రకటన ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఆలయ ప్లాన్, కోటి లింగాలను తీసేస్తాం, గోడలను జరుపుతామని అంటున్నారని, మీ ఇష్టం వచ్చినట్లు చేసుకుంటూ పోతే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని అన్నారు. గతంలో 243 ఉంటే ప్రస్తుతం 315 గెజిట్‌లో పేర్కొన్నారని, ఇందులో నుంచి ఏమి పోతుందో మీకు చెప్పాల్సిన బాధ్యత లేదా ప్రశ్నించారు. బిఆర్ఎస్ పారేత్తు తరుపున గుడి అభివృద్ధి సహకరిస్తామని, కానీ క్లారిటీ లేకుండా పనులు చేస్తామంటే ప్రజల పక్షాన నిలబడుతామని అన్నారు. గుడి అభివృద్ధి చేయాలంటే దర్శనాలు బంద్ చేయవద్దని, పుర ప్రముఖులు, రాజకీయ పార్టీల నాయకులు అందరినీ పిలిచి మాట్లాడాలని, రోడ్డు వెడల్పు అంంలో బలవంతంగా చేయడం సరైంది కాదని, గుడి అభివృద్ధి పూర్తయిన తర్వాత రోడ్డు వెడల్పు చేయాలని, అందరి జీవితాలు అన్ని రాజకన్న ఆలయ దయతో నడుస్తున్నాయని, దేవునికన్నా ఎవరూ గొప్ప కాదని, అనవసరంగా ఎమ్మెల్యే పాపం మూటగట్టుకోవద్దని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, ప్యాక్స్ చైర్మన్ రామ్మోహన్, మాజీ కౌన్సిలర్లు సిరిగిరి చందు, గోలి మహేష్, జోగిని శంకర్, సీనియర్ నాయకులు ప్రసాద్ రావు, నరాల దేవేందర్, వెంగల శ్రీకాంత్ గౌడ్, మల్లేశం, అంజద్ పాషా, వాసాల శ్రీనివాస్, గుడిసె సదానందం, వెంకట్ రెడ్డి, పోతూ అనిల్ కుమార్, చేపూరి రవీందర్, పైడి శ్రీనివాస్ తదితరులున్నారు.

# తల్లి, తండ్రిని కోల్పోయిన పిల్లలకు అండగా జిల్లా యంత్రాంగం

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో**

**పిల్లలు, వారి సంరక్షకులతో సమావేశం**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలో తల్లి, తండ్రిని కొల్పోయిన పిల్లలకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో తల్లి తండ్రిని కోల్పోయిన పిల్లలు వారి సంరక్షకులతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పిల్లలు తమ చదువుల్లో ముందుండాలని తెలిపారు. పిల్లలకు ఉన్న అన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని, ప్రతి నిత్యం ఐసిపిఎస్ సిబ్బంది వారికి అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పిల్లలందరూ వారి సమస్యలను తమకు వదిలేసి తమ చదువు తాము చదువుకోవాలని కోరారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులతో వ్యక్తిగతంగా మాట్లాడి ఉన్నత చదువుల అవకాశాల గురించి కలెక్టర్ చర్చించారు. ప్రభుత్వం పిల్లల కోసం ప్రతి నెల తప్పనిసరిగా 4 వేల రూపాయల సహాయం ఇస్తుందని, పిల్లల సంరక్షకులు పిల్లలు రక్త సంబంధీకులు కాబట్టి వారిని సొంత బిడ్డలతో సమానంగా చూసుకోవాలని కలెక్టర్ కోరారు. పిల్లలు ఏదైనా సమస్య ఉంటే వెంటనే 1098 కి ఫోన్ చేసి చెపితే తమ సిబ్బంది వెంటనే స్పందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జితేందర్, కనకరాజు, రజిత, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ప్రభుత్వ ఆసుపత్రిల్లో మెరుగైన వైద్య సేవలు**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

**పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 50 నుండి 100 పడకలకు అప్ గ్రేడ్ చేసేందుకు రూ.51 కోట్ల వ్యయంతో నిర్మించిన తలపెట్టిన ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు భూమి పూజ, శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేటు హాస్పిటల్‌కు ధీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నిలువనుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ప్రజలకు ఆధునిక వసతులతో కూడిన మెరుగైన వైద్య సదుపాయాలను అందించడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి ఆసుపత్రిలో ఇప్పటికే 15 నెలల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, దీంతో ఈ జిల్లా ఆస్పత్రికి వివిధ మండలాల నుంచి రోజు సుమారు రోజుకు 800 మంది ఆ పైన వచ్చి పరీక్షలు చేసుకుంటున్నారని అన్నారు. నెలలో 200 ప్రసవాలు జరుగుతున్నాయని అన్నారు. గర్భవతులు పరీక్షల కోసం వస్తే గత ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రిలో స్కానింగ్ సెంటర్ లేక ప్రైవేటులో సుమారు 3500 రూపాయలు పెట్టి పరీక్షలు చేయించుకునే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం గర్భవతులకు స్కానింగ్ సెంటర్ కూడా ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆర్థోపెడిక్ ఆపరేషన్లు కూడా ఒక్క నెలలో 52 మందికి చేయడం జరిగిందని తెలిపారు.!! సుమారు 40 మందికి జనరల్ సర్జరీలు కూడా జరిగాయని, గతంలో డెంటల్‌కు సంబంధించిన పరికరాలు, డాక్టర్లు లేక ప్రైవేటు ఆస్పత్రి వైపు మొగ్గు చూపేవారని, ప్రస్తుతం డెంటల్‌కు సంబంధించిన పరికరాలు కూడా ఈ ఆస్పత్రిలో అందుబాటులో ఉండి ఒక్క నెలలోనే సుమారు 300 మందికి డెంటల్ వైద్య పరీక్షలు కూడా నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులలో గుండె పరీక్షలు చేయించుకుంటే సుమారు 4,500 రూపాయల వరకు ఖర్చు అవుతుందని, ప్రస్తుతం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గుండెకు సంబంధించిన పరీక్షలు కూడా చేయడం జరుగుతుందని, టు డి కో, ఈసీజీతోపాటు ఎంజీయోగ్రామ్ పరీక్షలు కూడా డాక్టర్లు చేస్తున్నారని అన్నారు. నెలకు సుమారు 200 మందికి గుండె సంబంధించిన పరీక్షలు కూడా చేసుకోవడం జరుగుతుందని, ఈ 15 నెలల కాలంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలతోపాటు డాక్టర్లు అందరూ అందుబాటులో ఉన్నారు అన్నారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, ఆరోగ్య శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

# ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు..

## ఆలయంలో అన్నదానం..

## దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, కమలాపూర్ మండల కేంద్రాలలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. గురువారం జమ్మికుంట మండల కేంద్రంలోని శివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, భారీ కేకును కట్ చేసి, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని బిజిగిరిషరీఫ్‌లోని ఇంకుషావలి దర్గాలో యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి, దర్గా చుట్టూపక్కల చెట్లను నాటారు. ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి భారీ కేకును కట్ చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి, సంకరి రమేష్, యండి ఇమ్రాన్, పెద్దికుమార్‌లు మాట్లాడుతూ ఎన్ఎస్‌యూఐ నాయకుడి నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగిన మహా నాయకుడని, కరీంనగర్ ఎంపిగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం పార్లమెంట్‌లో ప్రాణాలకు తెగించి కొట్లాడిన గొప్ప నాయకుడన్నారు. నాడు ఆంధ్ర నాయకులు పెప్పర్‌స్ప్రే దాడి చేసిన తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ ఎంపిలందరిని ఒక తాటిపై తీసుకువచ్చి సోనియాగాంధీని, ప్రతిపక్ష నేత సుష్మ స్వరాజ్‌ని మెప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడని వారు కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి బిసిలకు 42శాతం రిజర్వేషన్ కావాలని ఉద్యోగులకు, విద్యార్థులకు రాజకీయంగా 42శాతం రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రిని మెప్పించి, అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపి, ఢిల్లీలో ధర్నాచేసి బిసి రిజర్వేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నాడన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉంటూ ఇలాంటి పదవులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వంలో మంత్రిగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ ప్రజలకు అందిస్తున్న నాయకుడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిని రవి, కర్ర భగవాన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మొలుగూరి



సదయ్య, బొంగోని వీరన్న, మారపెల్లి భిక్షపతి, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, తోట స్వప్న, మహ్మద్ సజ్జు, దిడ్డి రామ్మోహన్, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, బుర్ర రమేష్, కనుమల్ల రామకృష్ణ, గూడెపు ఓదెలు, మీస రాజయ్య, పరమేశ్వర్, పూదరి రేణుక శివకుమార్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.